సూర్య
వీకీ దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
ఆదివారం | 2 | మార్చి | 2025 | పేజీలు : 17



## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు,ఎంపీలు



2 లో

# సదరం సర్టిఫికెట్ కు స్వస్తి



- దివ్యాంగులకు యూడిఐడి కార్డులు జారీ
- సదరం సర్టిఫికెట్ కు బదులు యూనిక్ డిసేబులిటి ఐడి కార్డులు
- ప్రతి దివ్యాంగులకు యూడిఐడి నంబర్ కేటాయింపు
- ఇతర రాష్ట్రాలలో కూడా ఉపయోగపడే విధంగా యూడిఐడి కార్డులు

సూర్యబ్యూరో ఉమ్మడి వరంగల్, మార్చి 01: సదరం సర్టిఫికెట్ విధానానికి ప్రభుత్వం స్వస్తి పలుకుతుంది. సదరం సర్టిఫికెట్ స్థానంలో దివ్యాంగులకు నూతనంగా యూ డిఐడి కార్డులు జారీ చేయనున్నారు. మార్చి 01 నుంచి విధానాన్ని అమలు చేయనున్నారు. దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ బదులు యూనిక్ డిసేబులిటి ఐడి జారీ చేయాల్సి ఉంటుంది. సదరం సర్టిఫికెట్ నుంచి ఈ కార్డు జారీ బదిలి చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు పాటించాలని అధికారులు తెలిపారు. దివ్యాంగులు వైద్యులిచే ధృవీకరించిన వైకల్య శాతంతో కూడిన సదరం సర్టిపికెట్‌ను

మిగతా 2లో..



## అన్నదాతలను ఆదుకోండి

ఎండుతున్న పొలంలో పశువులను మేపుతు నిరసన వ్యక్తం చేసిన రైతు కనికిరెడ్డి

చేతులెత్తి మొక్కుతూ డిబిఎం38 కాల్వలకు నీళ్ల ఇవ్వండంటూ వేడుకోలు



3 లో

## స్ప్రింగ్ స్ప్రీ 2025 సంబురాలు



2 లో



2 లో

## హైడ్రాలిక్ క్రేన్ కిందపడి తండ్రి, కొడుకు మృతి

## మామునూరు ఎయిర్ పోర్ట్ క్రెడిట్ వార్

బిజెపి-కాంగ్రేస్ శ్రేణుల మధ్య తోపులాట

ఎయిర్ పోర్ట్ వద్ద పోలీసుల బందోబస్తు



2 లో

నిర్యాణము



స్వస్తిశ్రీ క్రోధి నామ సం॥ర మాఘ బ॥ అష్టమి
తేది: 21-02-2025 శుక్రవారం ఉ॥ 7-08 ని.లకు
మా తల్లిగారయిన
శ్రీమతి పసుల శశిరేఖ గారు
స్వర్గస్తులైనారని తెలుపుటకు చింతిస్తున్నాము.
తేది: 2-03-2025 ఆదివారం రోజున దశదినకర్మ
ఊనమాసికము, పుణ్యాహవచనము, మహదాశీర్వచనము,
జరుపబడును కావున తామెల్లరు సకాలమునకు విచ్చేసి
మా తల్లి గారి ఆత్మకు శాంతి చేకూర్చగలరని ప్రార్థన.
ఇట్లు
భర్త : పసుల పరుషరాములు
కుమారులు-కోడండ్లు : పసుల రాజేందర్-మాధవి
: పసుల యుగెంధర్ -అనిత
కూతురు-అల్లుడు : తుప్పరి దేవిక- నల్లంపోస్వామి
మనుమలు, మనుమరాండ్లు మరియు కుటుంబ సభ్యులు

కార్యస్థలము : మా స్వగృహము
గ్రా॥ & మం॥ గీసుగొండ, జి॥ వరంగల్.
సెల్: 9603212321, 8328230549
సహపంక్తి భోజనం :
మధ్యాహ్నం గం. 12-30 ని.లకు

ముద్రణ శ్రీరాఘవేంద్ర : 9966559771

## సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు,ఎంపీలు

హనుమకొండ , మార్చి01, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లా ప్రజల చిరకాల కోరికైన మామునూరు విమానాశ్రయ అనుమతులు రావడం కోసం కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డిని శనివారం ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీ లు మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల చిరకాల కోరికైన మామునూరు విమానాశ్రయ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో అందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని సిఎం గారి నివాసంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీలు కావ్య , బలరాం నాయక్, ప్రభుత్వ విప్ లు రామచంద్రనాయక్, లక్ష్మణ్, ఎమ్మెల్యేలు కె.ఆర్ నాగరాజు, కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, భూక్యా మురళి లు సీఎం రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దోమ్మాటి సాంబయ్య, మహబూబాబాద్ డీసీసీ అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిసి అభినందనలు తెలిపారు.

## హైడ్రాలిక్ క్రేన్ కిందపడి తండ్రి, కొడుకు మృతి




భీమదేవరపల్లి,(ఎల్కతుర్తి) మార్చి 01(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామంలో శనివారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో తండ్రి కొడుకు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. కరీంనగర్, వరంగల్ జాతీయ రహదారి పనులు గత కొన్ని రోజులుగా మండలంలో కొనసాగుతున్నాయి.
కోతులనడుమ గ్రామానికి చెందిన తక్కళ్లపల్లి రాజేశ్వరరావు(65), కొడుకు వికాస్ రావు(21) కోతులనడుమ నుంచి వల్బాపూర్ గ్రామానికి సొంత పని నిమిత్తం వెళుతుండగా, రోడ్డు పనులు చేస్తున్న హైడ్రాలిక్ క్రేన్ తగలడంతో కిందపడి ఇద్దరు మృతి చెందారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు నమోదు చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్కతుర్తి ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# సదరం సర్టిఫికెట్ కు స్వస్తి

మొదటి పేజీ తరువాయి..

యూడిఐడి పోర్టల్ లో చేయాలి. దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలి. దివ్యాంగులకు యూడిఐటి కార్డు స్పీ డ్ పోస్ట్ ద్వారా నేరుగా ఇంటి చిరునామాకు అందుతుందని సిఈఓ తెలిపారు. ఫిబ్రవరి 28 వరకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్ల తో పెన్షన్ , ఇతర సదుపాయాలను తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులు పొందవచ్చని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే దివ్యాంగులకు యూడిఐడి కార్డు తప్పని సరన్నారు. మార్చి 01 నుండి దివ్యాంగులకు యూడిఐడి కార్డు జారీ చేయడం జరుగుతుందని , వీటి ద్వారానే పెన్షన్, ఇతర సౌకర్యాలు పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

### నూతన యూడిఐడి కార్డుల కోసం మీసేవా కేంద్రాల ద్వారా...

నూతనంగా యూడిఐడి కార్డుల కోసం మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలిపారు. సదరం సర్టిఫికెట్ ఉన్న వారికి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అ ధికారి ద్వారా యూడిఐడి కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అంధులకు విజన్, కుష్టు వ్యాధి గ్రస్తులు, వినికిడి సమస్య గల వారు మానసిక వైకల్యం గల వారికి వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూడిఐడి కార్డులు జారీ చేయాల్సి ఉంటుంది. నూతనంగా యూడిఐడి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రిలో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తరువాత యూడిఐడి కార్డు కేటాయించనున్నారు.

# మామునూరు ఎయిర్ పోర్ట్ క్రెడిట్ వార్

### బిజెపి-కాంగ్రెస్ శ్రేణుల మధ్య తోపులాట

### ఎయిర్ పోర్ట్ వద్ద పోలీసుల బందోబస్తు

వరంగల్ ప్రతినిధి మార్చి1 మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ మామునూరు ఎయిర్ పోర్ట్ విషయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీల మధ్య క్రెడిట్ వార్ నెలకొంది. మా నాయకుడు వల్లే ఎయిర్ పోర్ట్ వచ్చిందంటే.. కాదు తమ నాయకుడు కృషి వల్లే అంటూ ఇరు పార్టీలకు చెందిన శ్రేణులు ఘర్షణకు దిగి తోపులాట చేసుకున్నారు.శనివారం వరంగల్ మామునూరు ఎయిర్ పోర్ట్ వద్ద ఉద్రిక్త పరిస్థితి చోటు చేసుకుంది. కాంగ్రెస్ – బిజెపి పార్టీల మధ్య మామునూరు ఎయిర్ పోర్ట్ క్రెడిట్ వివాదం తలెత్తింది.దింతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ, తోపులాట నెలకొంది. వరంగల్ మామునూర్ ఎయిర్ పోర్టు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే.దీంతో ప్రధాని మోడీ కి పూలాభిషేకం చేసేందుకు బిజెపి శ్రేణులు వచ్చారు.మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం,రెవంత్ రెడ్డి కృషి వల్లనే ఎయిర్ పోర్ట్ సిద్ధం అవుతోందని కాంగ్రెస్ శ్రేణులు చెప్పుకొచ్చారు. దీంతో ఇరు వర్గాల మధ్య పొటాపోటిగా నినాదాలు, జిందాబాద్ లతో తోపులాట నడుమ ఉద్రిక్తతకు దారి తీసింది.మామునూరు ఎయిర్ పోర్టు క్రెడిట్ కొట్టేసేందుకు కాంగ్రెస్, బిజెపి రెండు పార్టీలకు చెందిన శ్రేణులు మామునూరు ఎయిర్ పోర్ట్ కు చేరుకున్నారు.ప్రధాని మోడీ చొరవ వల్లే మామునూరు ఎయిర్ పోర్టు కు గ్రీన్ సిగ్నల్ వచ్చిందని బీజేపీ నేతలు సంబరాలు చేసుకునేందుకు మామునూరు ఎయిర్ పోర్టు స్థలానికి చేరుకున్నారు. అయితే అప్పటికే కాంగ్రెస్ నేతలు కూడా సంబరాలు చేసుకునేందుకు సిద్ధమయ్యారు. ఇరు పార్టీలకు చెందిన నేతలు ఒకేసారి



ఎయిర్ పోర్టు స్థలానికి రావడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది.బీజేపీ, కాంగ్రెస్ శ్రేణులు పరస్పర నినాదాలు చేశాయి. అలాగే ఇరు పార్టీలకు చెందిన నేతలు ఘర్షణకు దిగారు. వెంటనే పోలీసులు రంగంలోకి దిగి ఇరు పార్టీల నేతలను అడ్డుకుని ఉద్రిక్తత వాతావరణం అదుపులోకి తీసుకున్నారు.మామునూరు ఎయిర్ పోర్ట్ వద్ద బారి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



# స్ప్రింగ్ స్ప్రీ 2025 సాంస్కృతిక ఉత్సాహం సృజనాత్మకత మరియు ప్రతిభను ప్రదర్శించిన ఎన్.ఐ.టి విద్యార్థులు

కాజీపేట మార్చి 1 మేజర్ న్యూస్ (సూర్య) ఎన్.ఐ.టి వరంగల్ వార్షిక సాంస్కృతిక ఉత్సవం స్ప్రింగ్ స్ప్రీ 2025 2వ రోజు విజయవంతంగా నిర్వహించబడింది. వివిధ సాంస్కృతిక, సృజనాత్మక మరియు మేధో పరీక్షలను అందించే 18 ప్రత్యేకమైన ఈవెంట్లు ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యాయి. సాయంత్రం మూడు ప్రధాన కార్యక్రమాలు మైదానంలో అలరించాయి. ఈ ఉత్సవం ప్రత్యేక ఆకర్షణగా, తెలుగు సినిమా మ్యాడ్ స్క్వేర్ చిత్రబృందం ఎన్.ఐ.టి క్యాంపస్ను సందర్శించి విద్యార్థులతో ఉత్సాహభరితంగా మాట్లాడారు. అనంతరం, ప్రముఖ నేపథ్య గాయని గీతా మాధురి తన మధుర గానంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ఇక రాత్రిని మరింత రసవత్తరంగా మార్చిన కొరియో నైట్ పోటీ, వివిధ నృత్యబృందాల అద్భుత ప్రదర్శనలతో కొనసాగింది. ప్రధాన కార్యక్రమాలు : విద్యార్థి క్లబ్లు అనేక ఆసక్తికర కార్యక్రమాలను నిర్వహించాయి అందులో హ్యాండ్ ప్రింటింగ్ (వాల్యూ ఎడ్యుకేషన్ క్లబ్ మారియు ఎన్ ఎస్ ఎస్) – విద్యార్థులు తమ చేతి ముద్రలను చక్కగా వేయడం ద్వారా జ్ఞాపకాలుగా నిలిపే కార్యక్రమం అలారందించాయి. కుండల తయారీ (పాటరీ, ఎన్ ఎస్ ఎస్) – మట్టితో చేతిపనికి ఒక అనుభూతిని అందించే కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.స్నేక్స్ అండ్ లాడర్స్ (యూత్ రెడ్ క్రాస్) – చిన్న పిల్లల ఆటను నిజ జీవిత అనుభూతితో నిర్వహించిన వినూత్న కార్యక్రమం. మేజ్ రన్ (యూత్ రెడ్ క్రాస్) ఒక వ్యక్తి కళ్ళు కట్టుకుని, మిగతావారు మార్గం చూపే







గేమ్. (లిటరరీ డిబేట్ క్లబ్) నిఘా మరియు విచారణ ఆధారంగా నడిచే డిటెక్టివ్ గేమ్.స్ట్రీట్ ఫోటోగ్రఫీ (ఫోటోగ్రఫీ క్లబ్) – సాంస్కృతిక అంశాలను 15 నిమిషాలలో ఫోటో రూపంలో అందించే పోటీలు. పోలరాయిడ్ ఫోటోగ్రఫీ (ఫోటోగ్రఫీ క్లబ్) తక్షణ ఫోటోలను తీసుకొని గుర్తుగా ఉంచుకునే ప్రత్యేక అనుభవం.ఆర్ట్ థెరపీ (పెయింటింగ్ క్లబ్) చిత్రలేఖనం ద్వారా భావాలను వ్యక్తీకరించే చికిత్సాత్మక కార్యక్రమం.తానా బానా (ఏక్ భారత్ – శ్రేష్ఠ భారత్) సంప్రదాయ ఆహారాలు, వస్త్రధారణ, పద్ధతులపై అవగాహన పెంచే ఆట. ట్రెజర్ హంట్ (లిటరరీ డిబేట్ క్లబ్) సాంస్కృతిక విషయాలపై ఆధారపడి స్కావెంజర్ హంట్ పోటీలను నిర్వహించడం జరిగింది. 3 రోజు





ఆదివారం స్ప్రింగ్స్ప్రీ 2025 చివరి రోజు అద్భుతమైన కార్యక్రమాలను నిర్వహించనుంది. అందులో అల్యూర్ ఆకర్షణీయమైన ఫ్యాషన్ షో,డీజే నైట్ – సంగీత రసికులకు మ్యూజిక్ ఎక్స్పీరియన్స్, ఇతర ముఖ్యమైన ఈవెంట్లు:నుక్కడ్ నాటక్ – వీధి నాటిక ప్రదర్శన, అరోహన్ – జూలియస్ మరియు సీజర్ కథ పై నాటక ప్రదర్శన, మైథాలజీ క్విజ్ – పురాణ గాథలపై పరీక్షించే ప్రశ్నాపోటీ,బ్లిట్జ్ బుల్లెట్ –చెస్ పోటీను నిర్వహించనున్నారు.

# అన్నదాతలను ఆదుకోండి





### కోట గుళ్ళ లో ముగిసిన
## శివరాత్రి మహోత్సవాలు

**సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపిన పరిరక్షణ కమిటీ**

గణపురం రూరల్, మార్చి 01 మేజర్ న్యూస్ సూర్య : కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఈనెల 26న ప్రారంభమైన శివరాత్రి మహోత్సవాలు 28 శుక్రవారంతో ముగిసినట్లు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ సభ్యులు తెలిపారు. మూడు రోజులపాటు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని శివరాత్రి మహోత్సవాల నిర్వహణకు ఆలయ ధర్మకర్తలు, పోషకులు, నిర్వహణకు సహకరిస్తున్న దాతలకు, జర్నలిస్టు సోదరులకు, పోలీస్, విద్యుత్, వైద్య శాఖ గణపురం గ్రామపంచాయతీ సిబ్బంది, తదితర అధికారులకు ఆలయానికి తరలివచ్చిన భక్తులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. గత 18 సంవత్సరాలుగా ఆలయ నిర్వహణలో చేదోడు వాదోడుగా ఉంటున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎండుతున్న పొలంలో పశువులను మేపుతు నిరసన వ్యక్తం చేసిన రైతు కనికిరెడ్డి చేతులెత్తి మొక్కుతూ డిబిఎం38 కాల్వాలకు నీళ్లు ఇవ్వండంటూ వేడుకోలు



రేగొండ,మార్చి 01,మేజర్ న్యూస్ (సూర్య): ఎస్సారెస్పీ డిబిఎం38 కాల్వలకు నీళ్లు ఇచ్చి అన్నదాతలను ఆదుకోండంటూ చేతులెత్తి మొక్కుతూ కనికిరెడ్డి అనే రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. శనివారం మండల కేంద్రంలోని గడిపల్లీ గ్రామానికి చెందిన బిళ్ళ కనికిరెడ్డి అనే రైతు నీళ్లు లేక ఎండిపోతున్న వరి పంటలో ఎడ్లను మేపుతూ నిరసన వ్యక్తం చేశాడు.ఈ సందర్భంగా రైతు కనికిరెడ్డి మాట్లాడుతూ పేరుకే కాలువలు మరమ్మత్తు చేశారని, నీళ్ళివ్వడంలో శ్రద్ధ చూపట్లేదన్నారు. తనకున్న రెండు ఎకరాల పొలంలో డిబిఎం 38 కాల్వల గుండా వచ్చే నీటిని నమ్ముకొని వరి పంట వేశానని, ఇప్పుడా కాలువల ద్వారా నీళ్లు ఇవ్వకపోవడంతో పంట ఎండి పోతుందన్నారు. నీటి కోసం బావి పూడిక తీయడానికి రూ.70వేలు ఖర్చు పెట్టినా ఫలితం లేకుండా పోయిందన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రైతులను పట్టించుకోవట్లేదని, రైతులకు ఆత్మహత్యనే శరణ్యం అని తన భాదని వ్యక్తం చేశారు. అటు బోనస్ లేదు.. ఇటు రైతుభరోసా లేదు.. మరి రైతులను ఎలా ఆదుకుంటారని ప్రశ్నించారు. మార్పు..మార్పు.. అంటే ఓటేసిన పాపానికి రైతులను అదుకోకుండా మెడకు ఉరి తాడు చుడుతున్నారని వాపోయారు. వానాకాలం బోనస్ ఇప్పటి వరకు ఇవ్వలేదని,యాసంగి బోనస్ ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి పంటలకు నీళ్లు ఇచ్చి రైతులను ఆదుకోవాలని,లేకుంటే ఎండిపోతున్న పంటలకు రైతులు నిప్పు పెట్టే పరిస్థితి వస్తుందన్నారు.



## చదువుతోనే జీవితంలో మంచి స్థాయిలో స్థిరపడవచ్చు

**మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య**




కాటారం, మార్చి 01, మేజర్ సూర్య న్యూస్: చదువుతూనే జీవితంలో మంచి స్థాయిలో స్థిరపడవచ్చునని కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంజేపీటీ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల లో అనువల్ డే సెలెబ్రేషన్స్ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు అందురు కస్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడి తల్లితండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు, మంచి జీవితం కోసం కలలు కనండి వాటికోసం శ్రమించాలని పదో తరగతి విద్యార్థులకు సూచన చేసారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ తెడ్ల గట్టయ్య, ఆదర్శ నగర్ కాలనీ కన్వీనర్ ఆత్మకూరి కుమార్ యాదవ్, బిరెల్లి మహేష్, సుదర్శన్, కడారి తేజ,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పైడాకుల అశోక్ కు ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలి

**మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి.శ్రీనివాస్**

వెంకటాపూర్(రామప్ప) మార్చి 01 మేజర్ న్యూస్ సూర్య: బీసీ కోటాలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ కు ఎమ్మెల్సి టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ వెంకటాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్ పార్టీ నాయకత్వాన్ని శనివారం ఒక ప్రకటన లో కోరారు. అశోక్ బీసీల కోసం ఎంతో కష్టపడే వ్యక్తి అని అన్నారు. అశోక్ సామాజిక కార్యకర్త నుంచి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఎదిగాడని తెలిపారు. అశోక్ ములుగు నియోజకవర్గంలో కులమతాలకు అతీతంగా అందరితో కలిసిపోయే వ్యక్తి అని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు ములుగు జిల్లాలో అశోక్ కార్యకర్తలకు అండగా ఉన్నాడని, ములుగు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించే నాయకురాలు, రాష్ట్ర మంత్రి సీతక్క అడుగుజాడల్లో నడుస్తూ కరోనా కష్టకాలంలో ప్రజల కోసం నిరంతరం శ్రమించాడని అన్నారు.ప్రజల ఆరోగ్య పరిస్థితులు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారికీ అండగా ఉండటం తో పాటు వారికి నిత్యవసర వస్తువులు అందిస్తు కంటికి రెప్పల కాపుడుకున్న గొప్ప వ్యక్తి అశోక్ అని పేర్కొన్నారు. బీసీ కోటాలో అశోక్ కు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలని బండి శ్రీనివాస్ అధిష్టానాన్ని కోరారు.

## ఆసర్ ఖానా భవన నిర్మాణానికి 5 వేలు విరాళంగా ఇచ్చిన రంగు హరీష్



స్టేషన్ ఘనపూర్(చిల్పూర్),మార్చి01,మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో పీరీల పండుగ కోసం నిర్మించే ఆసర్ ఖానా భవన నిర్మాణానికి మాజీ మార్కెట్ డైరెక్టర్,బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ రంగు హరీష్ 5000 ల రూ పాయలు విరాళంగా శనివారం అందజేశారు.ఈ కార్యక్ర మంలో ఎండి. హిమామ్, దిండిగాలా రాజయ్య, భాషబో యినా రాజు, గుర్రపు రాజు,దిండిగాలా కిషన్,రొయ్యల రాజు,భర్మ చంద్రలింగం తదితరులు పాల్గొన్నారు.




## అమరుల త్యాగాలు వృథా కావు

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ**

**మాదిగ అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఘన నివాళి**

మల్హార్, మార్చి 01 మేజర్ న్యూస్ సూర్య : వీరులకు మరణం లేదని జగతి ఉన్నంత కాలం అమరవీరులు సజీవంగా జీవించే ఉంటారని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ అన్నారు. శనివారం మండల కేంద్రమైన తాడిచెర్ల లో ఎస్సీ వర్గీకరణ పోరాటంలో, జాతి కోసం అసువులు బాసిన మాదిగ అమరుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. సమాజహితం కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ సారథ్యంలో అమరుల ఆశయ సాధనకు కృషి చేస్తామని, భవిష్యత్తు తరాలకు అమరుల త్యాగాలను చరిత్రగ అందించేంత వరకు విశ్రమించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బూడిద సతీష్, నారమల్ల పోచయ్య, ఇందారపు మహేందర్, జంగం పోచయ్య, ఇందారపు మహేష్, కుమార్, శ్యాం, శ్రీనివాస్, అరుణ్, దీక్షీత్, హేమంత్, చరణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.




## రామప్పను సందర్శించిన కేరళ బృందం

వెంకటాపూర్(రామప్ప) మార్చి 1 మేజర్ న్యూస్ సూర్య: నెహ్రూ యువ కేంద్రం వరంగల్ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జాతీయ సమైక్యతను పెంపొం దించడం కోసం . భిన్నత్వంలో ఏకత్వం సాధించడమే లక్ష్యంగా ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం లు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా కేరళ రాష్ట్రం నుండి 27 మంది యువతి, యువకులు వరంగల్ కు రావడం జరిగింది.ఇరవై ఏడవ తారీకు నుండి మార్చి మూడో తారీకు వరకు ఐదు రోజులపాటు జరగుతున్న ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్చేం జ్ ప్రోగ్రాం లో భాగంగా ప్రపంచ వారసత్వ సంపదలో చోటు దక్కించు కున్న చారిత్రక రామప్ప దేవాలయాన్ని నెహ్రూ యువ కేంద్ర సూపరెండెంట్ బానోతు దేవిలాల్ పర్యవేక్షణలో సందర్శించి కాకతీయులు నిర్మించిన శిల్పకళా వైభవాన్ని చూసి తరించిపోయారు. అనంతరం లక్నవరం సరస్సు, వేలాడే బ్రిడ్జి, ప్రకృతి అందాలను చూసి ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నెహ్రూ యువ కేంద్ర ఇన్చార్జి భాను, ఆర్గనైజర్లు వెల్దండ సురేష్, గాలి బిక్షపతి లు మరియు కేరళ బృందం పాల్గొన్నారు.

## క్యాన్సర్ ముందుగానే గుర్తిస్తే నివారణ సులభతరం

### ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబా

### క్యాన్సర్ పై అవగాహన సదస్సు, స్క్రీనింగ్ పరీక్షలు






వరంగల్ లీగల్: మార్చి1: మేజర్ న్యూస్: (సూర్య) క్యాన్సర్ వ్యాధిని ముందుగానే గుర్తిస్తే నివా రించడం సులభతరం అవుతుందని,తద్వారా ప్రాణా పాయం నుంచి తప్పించుకోవచ్చని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవా సంస్థ చైర్మన్ విబి నిర్మల గీతాంబా అన్నారు. జిల్లా న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని ప్రతిమ క్యాన్సర్ ఆసుపత్రి సహకారంతో జిల్లా న్యాయ సేవా సంస్థ భవనంలో న్యాయమూర్తులకు, న్యాయశాఖ ఉద్యోగులకు, న్యాయవాదులకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు, స్క్రీనింగ్ పరీక్షలు శనివారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడిలో ఉండి, తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదని, మంచి ఆహారపు అలవాట్లు, నిత్యం నడక, మద్యపానం, పొగాకు లకు దూరంగా ఉండటం వల్ల క్యాన్సర్ మహమ్మారిని జయించవచ్చని, క్యాన్సర్ చికిత్సలకు అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. క్యాన్సర్ మహమ్మారి నుండి కోలుకున్న వారిని ఉదాహరణగా తీసుకొని ధైర్యంగా ఉండాలని, క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండి, సరైన నియమాలు పాటిస్తే క్యాన్సర్ ను ఎదుర్కొనవచ్చని తెలిపారు. అనంతరం ప్రతిమ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ తిప్పని అవినాష్ వివిధ క్యాన్సర్ల లక్షణాలు, క్యాన్సర్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష, అవగాహన సదస్సులో న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు వివిధ పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి మనిషా శ్రావణ్ ఉన్నమ్, వరంగల్ హనుమకొండ జిల్లాల న్యాయవాధికార సంస్థ కార్యదర్శులు, న్యాయమూర్తులు ఎం.సాయికుమార్, క్షమాదేశ్ పాండే వరంగల్, హనుమకొండ జిల్లాల సబ్ కోర్టు న్యాయమూర్తులు, మెజిస్ట్రేట్ లు వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, మాతంగి రమేష్ బాబు, ప్రతిమ హాస్పిటల్ డాక్టర్ తిప్పాని సుమిత్ర చౌకత్, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ విద్యార్థి లక్ష్య సాధన కోసం కృషి చేయాలి




### కలెక్టర్ దివాకర టీఎస్

ములుగు రూరల్, మార్చ్ 1( మేజర్ న్యూస్ సూర్య) : ప్రతీ విద్యార్థి లక్ష్యాలను ఏర్పర్చుకొని లక్ష్య సాధనదిశగా కృషి చేయాలని, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిగమించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. శనివారం కలెక్టరేట్లో ట్రాన్స్ఫాం స్కూల్స్, క్వాల్కాం ఆధ్వర్యంలో విద్యాశాఖ సమన్వయంతో జిల్లాలోని 6మండలాల లోగల 20పాఠశాలల్లో 10వతరగతి చదువుతున్న బాలబాలికలకు కెరీర్ ఫెయిర్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పాల్గొని బాలబాలికలకు ఉన్నంత చదువు, కెరీర్ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థి దశలో పదవ తరగతి కీలకమని, జీవితంలో ఎదగాలంటే కమిట్మెంట్, కాన్ఫిడెన్స్, ఫ్లెక్సిబిలిటీ లాంటి మూడు విషయాలు దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగాలన్నారు. కష్టపడితే ఏదైనా సాధించవచ్చని, ప్రతీ విద్యార్థి లక్ష్యాలను ఏర్పర్చుకొని లక్ష్య సాధనదిశగా కృషి చేస్తూ జీవితంలో ఉన్నంత శిఖరాలను అధిగమించి సమాజం అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ఫాం స్కూల్స్ ప్రతినిధులు నేహా రానా, టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.



### ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు

# జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు

**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో**

**పని దినాలు పెంచి కూలీల సంఖ్య లక్ష్యం చేరాలి**

**రంజాన్ మాసంకు ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 1, మేజర్ న్యూస్ (సూర్య ):ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.శనివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోని మండల స్పెషల్ ఆఫీసర్స్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయితీ విస్తరణ అధికారులు, తహసిల్దార్స్ , సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాటు చేశామని, జిల్లాలో మొదటి సంవత్సరం 3196, ఒకేషనల్ 1199, మొత్తం 4395, మంది,రెండవ సంవత్సరం 3716, ఒకేషనల్ 1206, మొత్తం 4922, మొత్తం ( 9317) మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, మొత్తం (20 )పరీక్ష కేంద్రాలు, చీఫ్ సూపర్ డెంట్స్ 05, ఫ్లయింగ్ స్క్వాడ్ 1, ఇన్విజిలేటర్స్ 219, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని అమలు చేస్తూ పక్కగా చర్యలు తీసుకున్నామని తెలిపారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో పని దినాలు పెంచి కూలీల సంఖ్య లక్ష్యం చేరాలనీ, స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మంజూరు అయిన పనుల వివరాలు నమోదు చేయాలని, సూచించారు.రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా జిల్లాలో ఉన్న మసీదులలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, గ్రామపంచాయతీ, పోలీస్, విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, లేబర్, అగ్నిమాపక, సివిల్ సప్లై, తదితర సంబంధిత శాఖలు సమన్వయంతో కలిసి రంజాన్ పండుగ మాసం విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె. వీర బ్రహ్మచారి, సంబంధిత జిల్లా అధికారులు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.





# దివ్యాంగులకు యూడిఐడి నంబర్ ను కేటాయించాలి

**సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్**

**మార్చి 01 నుంచి సదరం సర్టిఫికెట్ విధానానికి స్వస్తి**

**నూతనంగా యూడిఐడి కార్డుల జారీ**

**యూడిఐడి కార్డులు దివ్యాంగులకు ఇతర రాష్ట్రాల్లో కూడా ఉపయోగపడతాయి**

**సౌర విద్యుత్ ప్లాంట్ల డిపిఆర్ లను తయారు చేయాలి**

**యూడిఐడి జారీ, సౌర విద్యుత్ ప్లాంట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్**




జనగామ అర్బన్, మార్చి 01, మేజర్ న్యూస్ సూర్య: ప్రతి దివ్యాంగులకు యూడిఐడి నంబర్ ను కేటాయించాలని ₹సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ అన్నారు.శనివారం హైదరాబాదు నుంచి సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, సౌర విద్యుత్ ప్లాంట్లపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ₹అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సెర్ప్ సీఈఓ మాట్లాడుతూ దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ బదులు యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ చేయాల్సి ఉంటుందని, సదరం సర్టిఫికెట్ నుంచి ఈ కార్డు జారీకి బదిలీ చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలన్నారు. దివ్యాంగులకు వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో కూడిన సదరం సర్టిఫికెట్ ను యూడిఐడి పోర్టల్ లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలన్నారు. దివ్యాంగులకు యూడిఐడి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా ఇంటి చిరునామాకు అందుతుందని సీఈఓ తెలిపారు. అంధులకు విజన్, కుష్టు వ్యాధి గ్రస్థులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూడిఐడి కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని తెలిపారు. నూతనంగా యూడిఐడి కార్డుల కోసం మీ-సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూడిఐడి కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 28, 2025 వరకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్లతో పెన్షన్, ఇతర సదుపాయాలను తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులు పొందవచ్చని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే దివ్యాంగులకు



యూడిఐడి కార్డు తప్పనిసరన్నారు. మార్చ్ ఒకటి నుంచి దివ్యాంగులకు యూడిఐడి జారీ చేయడం జరుగుతుందని, వీటి ద్వారానే పెన్షన్, ఇతర సౌకర్యాలు పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న మీ-సేవా కేంద్రాల నిర్వాహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, విఓఏలకు, సీసీలకు, ఎంపీడీవోలకు, ఏడిఎంలకు యూడిఐడి దరఖాస్తుల నమోదుపై శిక్షణ అందించాలన్నారు. ఆసుపత్రిలో యూడిఐడీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు నిర్వహణలో దివ్యాంగులకు కుర్చీలు, తాగునీరు, తదితర మౌలిక వసతులను కల్పించాలన్నారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ తో సమన్వయం చేస్తూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించి, నూతనంగా కావాల్సిన సదుపాయాలపై ప్రతిపాదనలు అందజేయాలని సీఈఓ కలెక్టర్లకు సూచించారు. నూతనంగా యూడిఐడి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రిలో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూడిఐడి కార్డు కేటాయించాలన్నారు.ప్రధానమంత్రి కుసుం పథకం కింద సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాల్లో స్థలాలను గుర్తించడం జరిగిందని, అక్కడ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసే విధంగా డీపీఆర్ లను తయారు చేయాలని సూచించారు. వీడియో సమావేశంలో డిఆర్డిఓ వసంత, డిడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# చట్టానికి లోబడి బాధితులకు న్యాయం చేయండి

**నేరాల నియంత్రణకై రాత్రుల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలి**

**మైనర్ డ్రైవింగ్, స్పీడ్ డ్రైవింగ్ పై సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలి**

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 01, మేజర్ న్యూస్ సూర్య: న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులకు సూచించారు. శనివారం నెలవారి సమీక్ష సమావేశంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు ఏ. ఎస్పీ , ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ ,డివిజినల్ జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జీట్కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితి గతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, అస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రొడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు,






కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదలైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. సమావేశంలో నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకొవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడం తో పాటు, అధికారులతో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న చైన్ స్నాచింగ్ కేసులను త్వరగా పరిష్కరించి నేరస్థులను పట్టుకోవాలని తెలిపారు. బెయిల్ పై బయటకి కోర్టు వాయిదాలకు రాని నేరస్తులను కనిపెట్టి కోర్టు హాజర్ పర్చాలని, నిందితుల అరెస్ట్ విషయంలో నిర్లక్ష్యం వద్దని, నేరాల నియంత్రణకై రాత్రుల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ చేపట్టాలని పేర్కొన్నారు. అధికారులు భూతగాదాల్లో తలదూర్చవద్దని, నేటి నుండి రంజాన్ మాసం ప్రారంభం అవుతున్న వేళ అధికారులు విజుబుల్ పోలిసింగ్ లో రోడ్లపై నిరంతరం గస్తీ నిర్వహించాలని అన్నారు. త్వరలో పదవ తరగతి, ఇంటర్ పరీక్షలు నిర్వహించబడుతాయని విద్యార్థులు సరైన సమయానికి పరీక్ష కేంద్రాలకు వెళ్లే విధంగా ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు రాకుండా అధికారులు ట్రాఫిక్ నియంత్రణ చేయాలని, ఇదే సమయం మైనర్ డ్రైవింగ్, స్పీడ్ డ్రైవింగ్ పై సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలని సీపీ అధికారులను అదేశించారు. సమావేశంలో డిసిపిలు,షేక్ సలీమా,రవీందర్, రాజమహేంద్ర నాయక్,ఏ. ఎస్పీ చేతన్, మనన్ భట్ తో పాటు ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

## దివ్యాంగులకు. యుడిఐడి నెంబర్ ను కేటాయించాలి

**సెర్ఫ్ సీఈవో దివ్య**




వరంగల్, మార్చి 01, మేజర్ ,న్యూస్ సూర్య: దివ్యాంగులకు యుడిఐడి కార్డులు జారీకి ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవడంపై అవగాహన కల్పించాలని సెర్ఫ్ సీఈఓ దివ్య తెలిపారు. శనివారం వీడియో కన్ఫరెన్స్ ద్వారా యుడిఐడి, సోలార్ విద్యుత్తు ఏర్పాటుకు మహిళా సంఘాలు డిపిఆర్ అందచేయు అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, డిఆర్డీఓ, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు, సంక్షేమ శాఖల అధికారులతో సెర్ఫ్ సిఈఓ దివ్య దేవరాజన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగ లబ్దిదారులకి యూనిక్ డిజబులిటి ఐడి (యూడిఐడి ) కార్డు కొరకు యూడిఐడి పోర్టల్ లో ఆన్ లైన్ లో గాని, మీ సేవ ద్వారా కానీ ధరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. గతంలో జారీ చేసిన సదరం సర్టిపికేట్లకు యూడిఐడి కార్డులు మంజూరు చేయటం జరిగిందని మార్చి 2025 నుండి సదరం సర్టిపికెట్లు జారీ కొరకు యూడిఐడి పోర్టల్ లో లబ్ధిదారులు దరఖాస్తు చేయుటకు అవగాహన కల్పించాలని సూచించారు. మీ సేవా కేంద్రాల ఆపరేటర్లకి, అధికారులకి శిక్షణ ఇప్పించాలని సూచించారు. దివ్యాన్గులు మార్చి మాసం నుండి యూడిఐడి పోర్టల్ ద్వారా www.swaralamba nacard.gov.in ద్వారా ఖచ్చితమైన చిరునామాతో సదరం సర్టిపికేట్ కొరకు ధరఖాస్తు చేసుకుంటే చీఫ్ మెడికల్ అధికారి లాగిన్ లోకి వెళ్తుందని తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం లబ్ధిదారులు ఇచ్చిన సెల్ ఫోన్ కు మెసేజ్ వస్తుందని తెలిపారు. దరఖాస్తు లో నింపిన చిరునామాకి యూడిఐడి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా పంపటం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ లో సర్టిపఫికేట్స్ జారీ చేయుటకు అవసరమైన సామాగ్రీ, టెక్నీషియన్స్, వైద్యులు లబ్దిదారుల పర్సంటేజ్ పరిశీలించుటకు ప్రత్యేక గది, యూడిఐడి సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫిరెన్స్ లో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డి ఆర్ డి ఓ కౌసల్య దేవి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలి

### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడీ శ్రీనివాస్

గీసుగొండ మార్చి1మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలుపరచాలని,మిర్చి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడీ శ్రీనివాస్ డిమాండ్ చేశారు.జిల్లాలోని అబ్బని కుంటలో తెలంగాణ రైతు సంఘం కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం సంఘ ఉపాధ్యక్షులు ఊరటి అంశాల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమీడి శ్రీనివాస్ హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు రైతులకు రూ.2లక్షల రుణమాఫీ,రైతు భరోసా ఎకరానికి రూ.15వేల రూపాయలు ఇస్తామని మాట ఇచ్చి ఓట్లు వేయించుకొని,ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడిచిన ఇప్పటివరకు పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ అందించలేదని,దీనివలన రైతులు పెట్టుబడి సహాయం కొరకు ఎదురుచూస్తున్నారని ఆరోపించారు. రుణమాఫీ పూర్తిస్థాయిలో మాఫీ చేయకపోవడం సరికాదని,ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి తక్షణమే రైతుబంధు, రుణమాఫిని రైతాంగానికి అందించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో మిర్చి పండించిన రైతులకు కేంద్ర ప్రభుత్వం రూ.11500 ప్రకటించడం జరిగిందని,కానీ మిర్చి రైతులు ఎకరాకు లక్ష పైకి పెట్టుబడి పెట్టి పండిస్తే కొన్నిచోట్ల విత్తనాల నకిలీ, పంటకు తెగులుచోకి దిగుబడి ఎకరాకి ఐదు ఆరు,క్వింటాళ్లు మాత్రమే పండుతుందని,ఇటువంటి సమయంలో పెట్టుబడి కూడా రాలేని పరిస్థితిలో మిర్చి రైతులు అయోమయంగా ఉన్నారన్నారు.కేంద్ర ప్రభుత్వం మిర్చి రైతులకు మద్దతు ధర రూ.25 వేల చొప్పున కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆత్మహత్యలు



చేసుకోకుండా ఆపాలని,ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం సంఘ ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా మార్చి 5 నుండి 13 వరకు రాష్ట్రవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని దీనికి అన్ని సంఘాలు అన్ని వర్గాల ప్రజలు సహకరించి కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల బుచ్చిరెడ్డి, మోకిడి పేరయ్య, జెండా అంబయ్య, నల్ల విజేందర్, జంగ జనార్ధన్ రెడ్డి, రేముడాల దామోదర్ రెడ్డి, సిరుల రవీందర్, తిప్పారపు రాజు, సోమిడి సాంబయ్య, బొల్లు ఎల్లయ్య, గూగులోతు లచ్చులు, సముద్రాల రాజమౌళి, బరుపాటి రవీందర్, తదితరులు పాల్గొన్నారు .

## ఎలుకుర్తి(హా)లో కాటమయ్య ఉత్సవాలు ప్రారంభం

### 3 రోజులపాటు వైభవంగా జరగనున్న పండుగ

### గౌడ కులస్థుల ఇంట సందడే సందడి



గీసుగొండ మార్చి 1 మేజర్ న్యూస్ (సూర్య): ఎలుకుర్తి హవేలీ గ్రామంలో గౌడ కులస్థుల ఆరాధ్య దైవం శ్రీకంఠమామహేశ్వర స్వామి వేడుకలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు మాలధారణ, జుూగ్రామ దిగ్బంధన కార్యక్రమం పూజారులు నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘ పెద్దలు మాట్లాడుతూ ఆదివారం ప్రతి ఇంటి నుండి జలబిందలతో గుడి వద్దకు తీసుకొచ్చి గులాబీషేకం చేస్తారని గణపతి పూజ గణపతి హోమం నవగ్రహ హోమం గుండు దీపం మహా పూర్ణాహుతి నిర్వహిస్తానని తెలిపారు మార్చి మూడో తేదీన గ్రామ దేవతల పూజలు సాయంత్రం బోనాలు నిర్వహించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుల సంఘం పెద్ద మనుషులు బోడిగే శోభన్ బాబు,బొడిగే సదానందం,భీమగాని రామచందర్ ,భీమగానీ యాదగిరి,గొసుగొండ జంగయ్య, భీమగాని రాజు,బండి రాజు,కుల సంఘం యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి చిత్రపటానికి జలాభిషేకం

### శ్రీపతిపల్లి గ్రామ ప్రజల దాహార్తిని తీర్చిన ఎమ్మెల్యే

### హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు



స్టేషన్ ఘనపూర్(చిల్పూర్), మార్చి 01,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా త్రాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రామస్తులు ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి బోర్ వేయించి శనివారం అందుబాటులోకి తీసుకురావడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసి ఎమ్మెల్యే చిత్ర పటానికి అదే బోర్ నీళ్ళతో జలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోరంగు రమేష్, మోతే మహేష్, పాలబోయిన నరేష్, తుపాకుల సాంబరాజు, భాషబోయిన బాపురాజు గుర్రపు రాజు, మోతే ఉపేందర్,మోతే చంద్రయ్య, రొడ్డ సిద్దయ్య, ముక్క వెంకటయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మీనాక్షి నటరాజన్‌ను కలిసిన కొలిపాక సతీష్



స్టేషన్ ఘనపూర్, మార్చి01, మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ హైదరాబాద్ గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ కొలిపాక సతీష్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ గతంలో 1999 నుండి 2022 వరకు ఎన్ఎస్ యూఐ జాతీయ అధ్యక్షురాలుగా మీనాక్షి నటరాజన్, రాష్ట్ర ఎన్ఎస్ యూ ఐ రాష్ట్ర అధ్యక్షుడిగా పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో విద్యార్థి సంఘం ఎన్ ఎస్ యూఐ ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రధాన కార్యదర్శిగా, ఉపాధ్యక్షునిగా తాను పని చేయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన వారికి క్రమ శిక్షణగా పని చేసిన వారికి మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ సంక్షేమ,ఆర్టీసీ రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ నాయకత్వంలో కార్యకర్తలకు న్యాయం జరుగుతుందన్నారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల మీద ఉందని అన్నారు.

## నిరుపేద రచన కుటుంబానికి అండగా ఉంటాం

### ఐజేయు జిల్లా అధ్యక్షుడు శ్రీరాం రామ్ చందర్



రాయపర్తి .నిరుపేద రచన కుటుంబానికి ఐజెయు అండగా ఉంటుందని టియుడబ్ల్యూజే(ఐజేయు) వరంగల్ జిల్లా అధ్యక్షుడు శ్రీరాం రామ్ చందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనీకి చెందిన దుబ్బరి రాజు మూడేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు.భార్య రేణుక కూడా ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించింది. తల్లిదండ్రుల మృతితో అనాధగా మిగిలిన చిన్నారి రచన ను శనివారం ప్రెస్ క్లబ్ నాయకులు ఐజేయు జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్ రామ్ చందర్ ఐజేయు మండల అధ్యక్షుడు గిరుక సురేష్ పరామర్శించి ఓదార్చారు చిన్నారికి 7,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఐజేయు అండగా ఉంటుందని అన్నారు.భవిష్యత్ లో చిన్నారి రచన కు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఆర్థిక సహాయం అందజేసిన జర్నలిస్ట్ నాయకులకు గ్రామస్తులు రచన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఎండీ అఫ్సర్ పాషా, బొమ్మెర యాదగిరి కొండపల్లి ప్రసాద్ రావు, మాచర్ల పరమేశ్,బిర్రు నాగరాజు, గారే సందీప్,మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తపాలా సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### ఏఎస్పీ అనంత్ రామ్ నాయక్



కొత్తపల్లిగోరి(రేగొండ),మార్చి 01,మేజర్ న్యూస్ (సూర్య): తపాలా శాఖ అందించే సేవలను, పొదుపు పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పరకాల ఏఎస్పీ అనంత్ రామ్ నాయక్ అన్నారు. తపాలా శాఖ అందించే సేవలపై అవగాహన సదస్సులో భాగంగా శనివారం ఆయన గోరికొత్తపల్లి మండలం రాజక్కపల్లి, చెన్నాపూర్, చిన్నకోడేపాక గ్రామాలను సందర్శించారు.ఈ సందర్శనలో భాగంగా ఆసరా పెన్షన్,ఉపాధిహామీ లబ్ధిదారులకు నగదును అందచేశారు.అలాగే నిస్సాహాయక పెన్షన్ దారులు కొండేటి సూరమ్మ కు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.... తపాలా శాఖ సేవలను,పొదుపు పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే తపాలా శాఖ ఇన్స్యూరెన్స్ సేవలలో భాగంగా కేవలం రూ.755/- లకే రూ.15లక్షల ప్రమాద భీమా సౌకర్యాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. తపాలా శాఖ మినీ ఏటీఎం సేవలను కూడా ప్రజలు సద్వియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో తపాలా సిబ్బంది సంతోష్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ విజ్ఞాన కేంద్రాల సందర్శనలో మోడల్ స్కూల్ విద్యార్థులు




మల్హార్, మార్చి 01 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలంలోని ఎడ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు శనివారం హన్మకొండ, వరంగల్ నెహ్రూ జువాలజికల్ పార్క్, సైన్స్ ప్రదర్శనశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ పూర్ణచందర్ మాట్లాడుతూ ఇలాంటి విజ్ఞాన కేంద్రాలను సందర్శించడం వల్ల విద్యార్థులకు సృజనాత్మకత భావం పెంపొందించడంలో దోహద పడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తోటి అధ్యాపక సిబ్బంది. పాఠశాల, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓరుగల్లు పై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



**జిల్లా వాసులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు**

**వరంగల్ కు ఎయిర్ పోర్ట్ మంజూరు కావడం పట్ల హర్షం**

**బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావ్**

**ఉకల్ క్రాస్ వద్ద ప్రధాని మోడీ చిత్రపటానికి**

**క్షీరాభిషేకం చేసిన బీజేపీ నాయకులు**

గీసుగొండ మార్చి 1 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ కు ఎయిర్ పోర్టు మంజూరు కావడంతో వరంగల్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ,ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని,బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు అన్నారు.వరంగల్ మామూనూరు కు ఎయిర్ పోర్ట్ మంజూరు చేసిన సందర్భంగా ఉకల్ క్రాస్ వద్ద ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి బీజేపీ నాయకులు క్షీరాభిషేకం చేశారు.ఉమ్మడి వరంగల్ ప్రజల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కాళీ ప్రసాద్ రావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గారు మాట్లాడుతూ వరంగల్ విమానాశ్రయానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ తేలియజేస్తు విమానాశ్రయ అభివృద్ధి నిర్వహణ కొరకు అనుమతులను మంజూరు ఇచ్చిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ఓరుగల్లు ప్రాంత అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని,ఓరుగల్లు విమానాశ్రయం అభివృద్ధి వలన కనెక్టివిటీ,ఉద్యోగాలు, ప్రాంతీయ అభివృద్ధి పెరుగుతుందన్నారు. ఓరుగల్లు ప్రాంత అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం కట్టుబడి అన్నారు.ఓరుగల్లు విమానాశ్రయ నిర్వహణ,అభివృద్ధి కొరకు అనుమతులు మంజూరు చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ,కేంద్ర మంత్రులు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చొక్కం శ్రీనివాస్,జిల్లా కౌన్సిల్ సభ్యులు నిమ్మగడ్డ జాన్ విక్రమ్, నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్ ఆరకట్ల ప్రవీణ్,కూతురు రాజు కుమార్, సల్ల సంబరాజు, ఆకుల వెంకన్న,ఏడాకుల రాజిరెడ్డి, కొట్ర తిరుపతి రెడ్డి, గట్ల బిక్షపాతి, ఎంబారి రాజశేఖర్, గుల్లపెల్లి గిరిదర్, ల్యాద రాజేష్, గడ్డమీది బాలరాజు,మడిషేట్టి రాము,సల్ల రాజు,చిలువేరు యాదగిరి,శివ,గాధం శివ,రాజు పాల్గొన్నారు.

# నేడు శ్రీపాదరావు జయంతి

**అధికారికంగా జరపాలని ప్రభుత్వ ఉత్తర్వులు**

**జయంతి వేడుకలకు కాంగ్రెస్ శ్రేణులు తరలి రావాలి**

**మండల అధ్యక్షులు బడితెల రాజయ్య**



మల్హర్, మార్చి 01 మేజర్ న్యూస్ సూర్య : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాద రావు 88 వ జయంతి వేడుకలు అధికారి కంగా జరపాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మార్చి 2 న స్టేట్ ఫంక్షన్ గా నిర్వహించాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. నేడు మార్చి 2 న శ్రీపాదరావు జయంతి సందర్భంగా మండలంలోని కొయ్యూరు ప్రదాన సెంటర్లలో ఉన్న శ్రీపాద విగ్రహం వద్ద శ్రీపాద జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బడితెల రాజయ్య, తాడిచెర్ల పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ జయంతి వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రీపాద అభిమానులు అధిక సంఖ్యలో తరలి రావాలని శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అలాగే హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో సాయంత్రం 5.00 గంటలకు జరిగే శ్రీపాద జయంతి కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి రావాలని కోరారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత



టేకుమట్ల మార్చి 01 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని సోమనపల్లి గ్రామానికి చెందిన మారేపల్లి రాజ కొమురయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా విషయం తెలుసుకున్న సోమనపల్లి మాజీ సర్పంచ్ ఉద్దమారి మహేష్ యాదవ్ మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసి, పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతుడి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని మృతుడి కుటుంబానికి ఎల్లవేళలా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో సోమనపల్లి మాజీ ఉపసర్పంచ్ రామ్ ఉమా దేవేందర్, మాజీ వార్డు మెంబర్స్ అబ్బేంగుల పోషాలు, చిక్కుళ్ళ రవికుమార్, బండ స్వరూప బిక్షపతి, బిఆర్ఎస్ నాయకులు అబ్బేంగుల రాజయ్య, కొత్తపల్లి సంపత్, చిక్కుళ్ళ రాజయ్య, జీడి రామస్వామి, రామ రవి, మారేపల్లి రాయపోశయ్య, మారపల్లి చిన్న కొమురయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం

**టేకుమట్లలో మాదిగ అమరవీరులకు ఘన నివాళులు**

**ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ**



టేకుముట్ల మార్చి 01 మేజర్ న్యూస్ సూర్య : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు గత 30 సంవత్సరాల నుండి అమరులైన మాదిగ అమరవీరులకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణికుంట్ల శంకర్ మాదిగ ఆధ్వర్యంలో టేకుమట్ల అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన మాదిగ అమరవీరుల సంస్మరణ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామచందర్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై శనివారం ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ లక్ష్యంగా ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేస్తున్న అనేక ఉద్యమాల లో అనేకమంది మాదిగ జాతి ముద్దుబిడ్డలు అమరులైనారని, వారి ఆలోచన ఆశయాలను ప్రతి మాదిగ, మాదిగ ఉపకులాలకు చెందిన వారు ఆశయాలను కొనసాగించాలని ఆయన అన్నారు. ఏబిసిడి వర్గీకరణ కు సానుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ అంశం చివరి దశలో ఉందని, ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఏ పిలుపు ఇచ్చిన విజయవంతం చేయడానికి ఎస్సీ మాదిగ, మాదిగ ఉపకులాల వాళ్లందరూ ఐక్యతతో ముందుకు సాగాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రేణి కుంట్ల సంపత్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ, టేకుమట్ల టౌన్ అధ్యక్షులు మచ్చ సరోత్తం మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు అంబాల మధునయ్య మాదిగ, కొంద్ర సారయ్య మాదిగ, రాజు మాదిగ, రేణి కుంట్ల బాబురావు మాదిగ, మచ్చ దేవరాజు మాదిగ, హరి శంకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీకి పుష్పాభిషేకం



గీసుగొండ మార్చ్ 1మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ మామునూరు ఎయిర్ పోర్ట్ కు కేంద్ర ప్రభుత్వం మంజూరి చేయడం పట్ల బీజేపీ నాయకులు ప్రధాని మోడీ కి పుష్పాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు కాళీ ప్రసాద్ రావ్ మాట్లాడుతూ ప్రధాని మోదీ సహకారంతో వరంగల్ గడ్డపై విమానాశ్రయం ఏర్పాటు కాబోతోందని,ఈ ప్రగతినే తెలంగాణ కోరుకుంటోందని, తెలంగాణ ప్రజలు మోదీకి ధన్యవాదాలు చెబుతున్నారని,తెలంగాణ ప్రజానీకం మోదీకి రుణపడి ఉంటుందని అన్నారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్,మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్,రావు పద్మ,బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టుకొప్పుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## భయం వీడి పరీక్షలకు సిద్ధం కావాలి

**గీసుగొండ తహసీల్దార్ - ఎండి రియాజుద్దీన్**

**విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,పెన్నులు అందచేత**

గీసుగొండ మార్చ్ 1 మేజర్ న్యూస్ (సూర్య)విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని గీసుగొండ తహసిల్దార్ ఎండి.రియాజుద్దిన్ విద్యార్థులకు సూచించారు.మండలం లోని కొమ్మాల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలంటే భయం వద్దని,ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.కాగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్ఫూర్తి ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్,పెన్నులు,బుక్స్ అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# దివ్యాంగులకు యూ.డి.ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలి

**పంచాయతీరాజ్ కార్యదర్శి దివ్య**

**నూతన దివ్యాంగులకు మీ సేవా ద్వారా యూ.డి.ఐ.డి కార్డు దరఖాస్తు**

**మార్చి 1 నుంచి సదరం సర్టిఫికెట్ విధానానికి స్వస్తి**

**నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల జారీ**

**యూనిక్ డిసేబులిటీ ఐ.డి జారీ, సోలార్ పవర్ ప్లాంట్‌ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పి.ఆర్.శాఖ కార్యదర్శి**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 01,మేజర్ న్యూస్( సూర్య ): ప్రతి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలని పంచాయతీరాజ్ కార్యదర్శి దివ్య అన్నారు. శనివారం పంచాయతీరాజ్ కార్యదర్శి దివ్య సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ ల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు. పంచాయతీ రాజ్ కార్యదర్శి దివ్య మాట్లాడుతూ దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ బదులు యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ చేయాల్సి ఉంటుందని, సదరన్ సర్టిఫికెట్ నుంచి ఈ కార్డు జారీ కు బదిలీ చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని అన్నారు. దివ్యాంగులకు వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతం తో కూడిన సదరం సర్టిఫికెట్ ను యూ.డి.ఐ.డి పోర్టల్ లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా ఇంటి అడ్రస్ కు అందుతుందని ఆమె తెలిపారు. అందులకు విజన్, కుష్టి వ్యాధి గ్రస్తులు, వినికిడి సమస్య గలవారు, అంగ వైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూ.డి.ఐ.డి కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూ.డి.ఐ.డి జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. యూ.డి.ఐ.డి కార్డుల దివ్యాంగులకు ఇతర రాష్ట్రాల్లో కూడా ఉపయోగపడు తాయన్నారు.ఫిబ్రవరి 28, 2025 వరకు జారీ చేసిన సదరన్ సర్టిఫికెట్లతో చేయుట పెన్షన్, ఇతర సదుపాయాలను మన రాష్ట్రంలో దివ్యాంగులు పొందవచ్చని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు తప్పనిసరి అని అన్నారు. మార్చ్ ఒకటి నుంచి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి జారీ చేయడం జరుగుతుందని,వీటి ద్వారానే పెన్షన్ ఇతర సౌకర్యాలు పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు.జిల్లాలో ఉన్న మీసేవ కేంద్రాల నిర్వహకులకు,పంచాయతీ కార్యదర్శులకు, విఓఏలకు , సీసీలకు ఎంపీడీవోలకు, ఏడిఎంలకు యూ.డి.ఐ.డి దరఖాస్తుల నమోదు పై అవగాహన శిక్షణ అందించాలని అన్నారు. ఆసుపత్రిలో యూ.డి.ఐ.డీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు అప్పుడు దివ్యాంగులకు కుర్చీలు త్రాగు నీరు ఇటువంటి వస్తువులు కల్పించాలని అన్నారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ తో సమన్వయం చేస్తూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించి నూతనంగా కావాల్సిన వస్తువుల ప్రతిపాదనలు అందజేయాలని ఆమె కలెక్టర్లకు సూచించారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న



వారికి ఆసుపత్రి లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి కార్డు జనరేట్ చేయాలని అన్నారు.ప్రధానమంత్రి కుసుం పథకం కింద సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాలలో స్థలాలను గుర్తించడం జరిగిందని, అక్కడ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు చేసే విధంగా డి.పి.ఆర్.లను తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శి సూచించారు. వ్యవసాయ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిధులు, ప్రధానమంత్రి కుసం పథకం వినియోగించుకొని రైతులు మహిళా సంఘాల ద్వారా నడిపేలా చిన్న చిన్న సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళిక బద్ధంగా పని చేయాలని కలెక్టర్లకు సూచించారు.ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఓ. మధుసూదన రాజు, డి.డబ్ల్యూ.ఓ. ధనమ్మ, మెడికల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రావు, ఆర్ఎంఓ డాక్టర్ జగదీశ్వర్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన ప్రజల ఆకాంక్ష

**మామునూరు విమానాశ్రయానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం**

**శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి**



తొర్రూర్ మార్చి 1 మేజర్ న్యూస్ (సూర్య) :ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల చిరకాల కోరిక నెరవేరిందని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మామునూరు విమానాశ్రయం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ ప్రాజెక్టు కోసం కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ కృషికిమామునూరు విమానాశ్రయం అభివృద్ధికి కేంద్ర పౌర విమానయాన శాఖ అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో శంషాబాద్ విమానాశ్రయం నుంచి 150 కి.మీ. పరిధిలో మరో విమానాశ్రయం ఉండకూడదన్న నిబంధనను ఉపసంహరించిందని వారు తెలిపారు., ఈ ప్రాజెక్టుకు మార్గం సుగమం చేయుటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు అంగీకరించడం జరిగిందన్నారు. ఈవిమానాశ్రయం నిర్మాణం పూర్తయితే, వరంగల్ జిల్లా అభివృద్ధికి మరింత ఊతం లభించనుందన్నారు. ప్రాంతీయ కనెక్టివిటీ పెరుగడంతో పాటు పరిశ్రమల స్థాపనకు కూడా ఇది నాంది కానుందని వారుఅన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**ప్రతి ఒక్కరూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలి**

**ఈ నెల 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షల నిర్వహణ**

**17 పరీక్షా కేంద్రాల ఏర్పాటు**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



జనగామ అర్బన్, మార్చి 01, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో ఇంటర్ పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లాలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఇంటర్ పరీక్షల నిర్వహణపై ₹అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్మెంటల్ అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 5 నుంచి 25 వరకు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు జరగనున్న ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 17 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 4251 మంది, రెండో సంవత్సరంలో 4694 మందితో మొత్తం 8945మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నట్లు వివరించారు. పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో అంతరాయం కలగకుండా జాగ్రత్త వహించాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించాలని, పరీక్షా కేంద్రం వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్ష కేంద్రాలకు సమీపంలో గల జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని, సీసీ కెమెరాల పనితీరును సరిచూసుకోవాలన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులను పూర్తిగా తనిఖీ చేసిన తర్వాతే కేంద్రంలోకి అనుమతించాలని సూచించారు. మాల్ ప్రాక్టీస్ కు ఎక్కడా కూడా అవకాశం లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు.అదే విధంగా పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, మూత్రశాలలు, ఫర్నిచర్, బెంచీలు, ఫ్యాన్ లు, తదితర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రశ్న పత్రాలు, జవాబు పత్రాలను ఎంతో జాగ్రత్తగా భద్రపరుచుకొని తరలించాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఔషధాలు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తహసీల్దార్లు పరీక్ష కేంద్రాలను సందర్శించి, పర్యవేక్షించాలని సూచించారు. గూగుల్ మీట్ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జితేందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ వైస్ ఎంపీపీ సుధీర్ రెడ్డి ఆర్థిక సాయం



స్టేషన్ ఘనపూర్,మార్చి01,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామంలో గుర్రపు లక్ష్మి అనారోగ్య కారణాలతో శుక్రవారం మృతి చెందడం జరిగింది. ఈ మేరకు శనివారం మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరమార్శించి 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుర్రపు దశరథం, గుర్రపు బుచ్చయ్య, గుర్రపు చోక్కయ్య, గుర్రపు పెద్దపురం, ఎడమ రమేష్, అక్కెనపల్లి వెంకటయ్య, ఎండి మోసిన్ అలీ ,పాలకుర్తి నాగరాజు, పులి రవి,దామెర శ్రీను, బొల్లం నాగరాజు,మేకల అనిల్, కాసర్ల తిరుమలేష్, బూస రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



గణపురం రూరల్, మార్చి 01మేజర్ న్యూస్ సూర్య: మండలంలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్ కో ఏఈ వెంకటరమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33/11కేవీ గణపురం సబ్ స్టేషన్ గాంధీ నగర్ ఫీడర్ లో విద్యుత్ లైన్ మరమత్తులు చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని ఫిడర్ పరిది లోని విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని ఏఈ వెంకటరమణ విజ్ఞప్తి చేశారు.



## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

### రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఝాన్సీ



రేగొండ,మార్చి 01,మేజర్ న్యూస్(సూర్య): అంగన్వాడీ పిల్లలకు పౌష్టికాహారం అందించడం వల్ల సంపూర్ణ ఆరోగ్య వంతులుగా తయారవుతారని రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఝాన్సీ అన్నారు.మండల కేంద్రంలోని ఒకటవ అంగన్వాడి కేంద్రంలో శనివారం అంగన్వాడీ టీచర్ సుజాత ఆధ్వర్యంలో గ్రామ ఆరోగ్య పోషకాహార దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్జెడి ఝాన్సీ హాజరై పిల్లలకు బాలామృతం,కోడిగుడ్లను పంపిణి చేశారు. అనంతరం పిల్లల ఎత్తులు, బరువులను చూశారు .ఈ సందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ..అంగన్వాడీ కేంద్రాల పిల్లలకు పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందించడం వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సంధ్య,పంచాయతీ కార్యదర్శి తుల్జారాణి,ఏఎన్ఎం యాదలక్ష్మి,వివో అధ్యక్షురాలు సుమలత, ఆశా వర్కర్ స్వప్న,అంగన్వాడి ఆయా ఇందిరా,గర్భిణీలు,పిల్లలు,తల్లులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ఆర్ సదస్సుకు మేయర్, కమిషనర్ బల్దియా అధికారులు

### రాజస్థాన్ లో నాలుగు రోజుల పాటు సదస్సు

వరంగల్ టౌన్, మార్చి 01, మేజర్ న్యూస్ సూర్య: రాజస్థాన్ రాజధాని పింక్ సిటీ జైపూర్ లో మార్చి 2 నుండి 5 వరకు జరుగనున్న 12 వ రీజినల్ ఆర్ ఆర్ ఆర్, సామాచార్ ఫోరమ్ జాతీయ సదస్సులో పాల్గొనేందుకు గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ అధికారులకు అరుదైన అవకాశం దక్కింది. తెలంగాణ రాష్ట్రంలో కేవలం వరంగల్ నగరానికి అవకాశం దక్కిన తరుణం లో మేయర్ కమిషనర్ తో పాటు సి ఏం హెచ్ ఓ హైదరాబాద్ నుంచి సీడీఎంఏ ఈ సదస్సులో పాల్గొనున్నారు. నగర మేయర్ గుండు సుధారాణి, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే లు జాతీయ సదస్సుకు హాజరు కావాలని సమాచారం అందిన నేపథ్యం జీ డబ్ల్యూ ఏం సి పరిధిలో గల 66 డివిజన్ ల వ్యాప్తం గా అమలవుతున్న వివిధ అభివృద్ధి పనులు, చెత్త శుద్ధీకరణ, స్వచ్ఛ వరంగల్ కార్యక్రమాల పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించనున్నట్లు అధికారులు తెలిపారు.

## పైడాకుల అశోక్ కు ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలి

### మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి.శ్రీనివాస్



వెంకటాపూర్(రామప్ప) మార్చి 01 మేజర్ న్యూస్ సూర్య: బీసీ కోటాలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ కు ఎమ్మెల్సి టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ వెంకటాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్ పార్టీ నాయకత్వాన్ని శనివారం ఒక ప్రకటన లో కోరారు. అశోక్ బీసీల కోసం ఎంతో కష్టపడే వ్యక్తి అని అన్నారు. అశోక్ సామాజిక కార్యకర్త నుంచి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఎదిగాడని తెలిపారు. అశోక్ ములుగు నియోజకవర్గంలో కులమతాలకు అతీతంగా అందరితో కలిసిపోయే వ్యక్తి అని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు ములుగు జిల్లాలో అశోక్ కార్యకర్తల కు అండగా ఉన్నాడని,ములుగు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించే నాయకురాలు,రాష్ట్ర మంత్రి సీతక్క అడుగుజాడల్లో నడుస్తూ కరోనా కష్టకాలంలో ప్రజల కోసం నిరంతరం శ్రమించాడని అన్నారు.ప్రజల ఆరోగ్య పరిస్థితులు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారికీ అండగా ఉండటం తో పాటు వారికి నిత్యవసర వస్తువులు అందిస్తు కంటికి రెప్పల కాపుడుకున్న గొప్ప వ్యక్తి అశోక్ అని పేర్కొన్నారు. బీసీ కోటాలో అశోక్ కు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలని బండి శ్రీనివాస్ అధిష్టానాన్ని కోరారు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలి

### ఆర్జేడీ సత్యనారాయణ రెడ్డి

ములుగు రూరల్, మార్చ్ 1( మేజర్ న్యూస్ సూర్య) : విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని వరంగల్ ఆర్జేడీ ఎస్ఈ సత్యానారాయణ రెడ్డి సూచించారు. శనివారం ములుగులో డీఈవో జి.పాణిని అధ్యక్షతన ఎంఈవోలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టేడీ సత్యానారాయణ రెడ్డి మాట్లాడుతూ.. విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను క్షేత్రస్థాయిలో విద్యార్థులకు చేరేందుకు ప్రధానోపధ్యాయులు కీలకపాత్ర పోషించాలన్నారు. విద్యార్థుల స్థాయిని బట్టి ఏబీసీ గ్రూపులుగా చేసి ఉత్తమ ఫలితాల సాధనకు ప్రోత్సాహాన్ని అందించాలన్నారు. డేటా





క్యాప్చర్, ఆతెంటికేషన్ ఫామ్ లో ప్రధానోపాధ్యాయులు యుడైస్ ప్లేస్ యందు సరైన సమాచారం నింపినట్లైతే కావలసిన అవసరాలను ప్రభుత్వం గుర్తించి నిధులు మంజూరు చేసే అవకాశం ఉందన్నారు. పాఠశాలలో అన్ని రికార్డులు విధిగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థులు ప్రతీరోజు ఎంతమంది మధ్యాహ్న భోజనం తీసుకున్నారనేది ఉదయం 11గంటలలోగా యాప్ లో అప్డేట్ చేయాలని అన్నారు. ప్రతి పాఠశాలలో ప్రతి విద్యార్థికి అపార్ ఐడి జనరేట్ చేయాలని సూచించారు. 10వ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని, ప్రీఫైనల్ పరీక్షలలో ఈసారి రెండు పరీక్షలకు ఓఎంఆర్ షీట్ కూడా అందజేయబడుతుందని, దీనిపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఈబీ కార్యదర్శి ఈ. సూర్యనారాయణ, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, కాటం మల్లారెడ్డి, రమాదేవి, గుల్లపల్లి సాంబయ్య, సైకం శ్రీనివాస్ రెడ్డి, ఏసీజీఈ అప్పని జయదేవ్, జిల్లాలోని ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయించాలి

**నిర్మాణాలు వేగవంతంగా ఉండేందుకు లబ్ధిదారులను ప్రోత్సహించాలి**

**అధికారులు ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ కొరకు ఎంపిక చేసిన గ్రామంలో పర్యటించాలి**

**హౌసింగ్ అధికారులను ఆదేశించిన తెలంగాణ గృహనిర్మాణ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతమ్**

జనగామ అర్బన్, మార్చి 01, మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని తెలంగాణ గృహ నిర్మాణ కార్పొరేషన్





మేనేజింగ్ డైరెక్టర్ విపి గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై హైదరాబాద్ నుండి తెలంగాణ గృహనిర్మాణ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతమ్ అదనపు కలెక్టర్ లతో సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ను వేగవంతం గా చేపట్టేందుకు లబ్ధిదారులను ప్రోత్సహించాలన్నారు. క్షేత్ర స్థాయిలో పర్యటించి ఇండ్ల నిర్మాణాల లబ్ధిదారులతో మాట్లాడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ వివరిస్తూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు జిల్లాలో మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. మోడల్ హౌస్ ల నిర్మాణం చేపడతామన్నారు. ఇంటి నిర్మాణం పనులను వేగవంతం చేసేందుకు లబ్ధిదారులతో మాట్లాడుతు న్నామని, గ్రౌండింగ్ చేపట్టామన్నారు. క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తూ లబ్ధిదారులను ప్రోత్సహిస్తున్నామన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో హౌసింగ్ పి.డి.మాతృ నాయక్, డి.ఈ.లు భజరంగ్ లాల్, సాయిరాం రెడ్డి, ఎంపీడీఓ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు యుడిఐడి కార్డులు జారీకి ఆన్‌లైన్ దరఖాస్తులపై అవగాహన కల్పించాలి

**వీడియో కాన్ఫరెన్స్ లో సెర్ప్ సీఈఓ దివ్య**






భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 01 మేజర్ న్యూస్: దివ్యాంగులకు యుడిఐడి కార్డులు జారీకి ఆన్ లైన్ దరఖాస్తు లపై అవగాహన కల్పించాలని వీడియో కాన్ఫరెన్స్ లో సెర్ఫ్ సీఈఓ దివ్య సూచించారు. శనివారం వీడియో యుడిఐడి, సోలార్ విద్యుత్తు ఏర్పాటుకు మహిళా సంఘాలు డిపిఆర్ అందచే అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, డిఆర్డీఓ, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు, సంక్షేమ శాఖల అధికారులతో సెర్ప్ సిఈఓ దివ్య దేవరాజన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగ లబ్ధిదారులకి యూనిక్ డిజబులిటి ఐడి (యూడిఐడి ) కార్డు కొసం యూడిఐడి పోర్టల్ లో ఆన్ లైన్ లో గాని, మీ సేవ ద్వారా ధరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. గతంలో జారీ చేసిన సదరం సర్టిపికేట్లకు యూడిఐడి కార్డులు మంజూరు చేయడం జరిగిందని మార్చి 2025 నుండి సదరం సర్టిపికెట్లు జారీ కొసం యూడిఐడి పోర్టల్ లో లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునేందుకు అవగాహన కల్పించాలని సూచించారు. మీ సేవా కేంద్రాల ఆపరేట ర్లకు, అధికారులకి శిక్షణ ఇప్పించాలని సూచించారు. దివ్యాన్గులు మార్చి మాసం నుండి యూడిఐడి పోర్టల్ ద్వారా ఖచ్చితమైన చిరునామాతో సదరం సర్టిపికేట్ కొసం ధరఖాస్తు చేసుకుంటే చీఫ్ మెడికల్ అధికారి లాగిన్ లోకి వెళ్తుందని తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం లబ్ధిదారులు ఇచ్చిన సెల్ ఫోన్ కు మెసేజ్ వస్తుందని తెలిపారు. షెడ్యూల్ ఇచ్చిన ప్రకారం లబ్ధిదారులు మెడికల్ క్యాంప్ కు హాజరైతే వైకల్యం శాతాన్ని ప్రత్యేక వైద్యులు పరిశీలించి వికలాంగ శాతాన్ని నిర్ణయిస్తారని తెలిపారు. వీడియో కాన్పిరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ లబ్ధిదారులు యూడిఐడి పోర్టల్ ద్వారా స్లాట్ బుక్ చేసుకునేందుకు మీసేవా కేంద్రాల నిర్వాహకులకు, డిఆర్డీఏ, సంక్షేమ శాఖల సిబ్బందికి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే ప్రభుత్వ హాస్పిటల్ క్యాంప్ లో వికలాంగులకి సర్టిపికెట్ జారీ చేసేందుకు కావాల్సిన సామాగ్రీ, టెక్నీషియన్స్, డాక్టర్స్ లను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. లబ్ధిదారులు ఆన్ లైన్ లో నమోదు చేసిన అడ్రస్ వివరాలు మెడికల్ క్యాంప్ లో మరోసారి పరిశీలించేలా చూస్తామని తెలిపారు.ఈ వీడియో కాన్పిరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి డిఆర్డిఓ నరేష్, ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్, సంక్షేమ అధికారి మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ కేంద్రాల్లో నిర్ణీత రుసుము కంటే ఎక్కువ చెల్లించొద్దు: తహశీల్దార్ శ్రీనివాసులు





భూపాలపల్లి సూర్య ప్రతి నిధి మార్చి 01 మేజర్ న్యూస్:మీ సేవా కేంద్రాలు అందించే సేవలకు నిర్దేశించిన రుసుము కంటే అదనంగా ఆర్జీదారుల వద్ద తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాసులు, ఈడీఎం శ్రీకాంత్ లు తెలిపారు. శనివారం భూపాలపల్లి మండల కేంద్రంలోని మీ సేవా కేంద్రాలను ఈడీఎం శ్రీకాంత్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామస్వామిలతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా తహశీల్దారు శ్రీనివాసులు, శ్రీకాంత్ రావు లు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని మీ సేవ నిర్వాకుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.ఆర్జీదారు ల వద్ద అధిక డబ్బులు చేసే మీసేవ సెంటర్లను సీజ్ చేస్తామన్నారు.మీసేవ కేంద్రాలపై అంతర్గత విజిలెన్స్ విచారణ జరుగుతుం దని,మీసేవ నిర్వాకుల దందాలు బయట పడితే చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు. మీ సేవ సెంటర్లు ప్రజల కు జవాబు దారి తనంగా వ్యవహరించాలని, ప్రజలకు అ సౌకర్యాలు కలగకుండా సౌకర్యా వంతమైన సేవలు అందించాలన్నారు.మీసేవ నిర్వాకుల వల్ల ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే మాకు ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు చేస్తే 24 గంటలలో చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రజలకు అంతరాయం లేకుండా సేవలు అందించాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే మీ సేవా కేంద్రాల కర్తవ్యమని మీ సేవా కేంద్రాల ద్వారా అందించే సేవలకు సంబంధించి ధరల పట్టిక ఏర్పాటు చేయాలని నిర్వహకులను ఆదేశించారు.

# రంజాన్ మాసంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

**కలెక్టర్ రాహుల్ శర్మ**





భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 01 మేజర్ న్యూస్: రంజాన్ మాసంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారు లను ఆదేశించారు. మార్చి 2 నుండి ప్రారంభం కానున్న రం జాన్ మాసం ఏర్పాట్లపై శనివా రం ఐడిఓసి కార్యాలయంలో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, మున్సిపల్, విద్యుత్, ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని మసీదుల వద్ద పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని మున్సిపల్, పంచాయతి అధికారులను ఆదేశించారు. సురక్షిత మంచినీటిని సరఫరా చేయాలని తెలిపారు. రంజాన్ మాసంలో నిర్వహించే ప్రత్యేక ప్రార్థనా సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర వ సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టాలని విద్యుత్తు అధికారులకు సూచించారు. విద్యుత్తు సమస్య తలెత్తకుండా తక్షణమే స్పందించేందుకు మసీదు పెద్దలకు ఆ ప్రాంతం లైన్ మెన్ నెంబర్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. భూపాలపల్లి, కాటారం, మహాదేవ పూర్ మండలాల్లో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రార్థనా మందిరాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు ఉండాలని తెలిపారు. రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాస ప్రార్థనలు చేస్తారని వారికి ఎలాంటి ఆటంకాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, మైనార్టీ సంక్షేమ అధికారి శైలజ, డిఎస్పి సంపత్ రావు, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్హూర్ నాయక్, డిపిఒ నారాయణ రావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

---

## మాదిగ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

**ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు గుర్రం నవీన్**



స్టేషన్ ఘనపూర్, మార్చి01,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు గుర్రం నవీన్ అధ్యక్షతన మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సంస్మరణ కార్యక్రమంలో అమరవీరుల చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించిన అనంతరం నవీన్ మాట్లాడుతూమాదిగ అమరవీరుల ఆశయాలు కొనసాగించాలన్నారు సామాజిక సమానత్వపు పోరులో మాదిగల అస్థిత్వపు, ఆత్మగౌరవం కోసం జెండాను చేతబట్టి భావితరాల భవిష్యత్తు కోసం తమ విలువైన ప్రాణాలను తృణప్రాయంగా వదిలిపెట్టిన మాదిగ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సారథ్యంలో లక్ష్య సాధన కోసం అమరులు చూపిన ఉద్యమస్ఫూర్తి, ఆచరణ త్యాగనిరతి చేసిన శ్రమ, నడిపిన పోరాటమంతా చారిత్రాత్మకమైనదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డక్కలి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కర్నెకంటి వెంకటేష్,మంద శ్రీనివాస్ మాదిగ,నలిమెల నాగరాజు మాదిగ ముఖ్య అతిథులుగా పాల్గొని అమరవీరుల త్యాగాన్ని స్మరిస్తూ వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తాటికొండ వినయ్, నలిమెల ఏలియా,చేపూరి రాజశేఖర్ ,దైద లెనిన్, ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడు గాదె శ్రీధర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం అశోక్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు చాడ ఏలియా మాదిగ, మండల కార్యదర్శులు మేడ యాకస్వామి మాదిగ, కలకోల రాజశేఖర్, చేపూరి బాలస్వామి, అంబేద్కర్ సంఘం నాయకులు దండు నాగరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

---

# వేగవంతంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన చేయాలి



**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**క్షేత్ర స్థాయి లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల తీరు పరిశీలన**



వరంగల్ టౌన్, మార్చి 01, మేజర్ న్యూస్ సూర్య: వేగవంతంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన జరగాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. బల్దియా పరిధిలో కొనసాగుతున్న ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన తీరును కమిషనర్ శనివారం క్షేత్ర స్థాయి లో తనిఖీ చేసి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వరంగల్ పరిధి 40 వ డివిజన్ ఉర్సు ప్రగతి నగర్ కాలనీ 43 వ డివిజన్ తో పాటు దూపకుంట నక్కల పల్లి లో కొనసాగుతున్న ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన ఆప్ ద్వారా కొనసాగుతున్న నమోదు తీరును కమిషనర్ పరిశీలించి మాట్లాడుతూ ఎల్ ఆర్ ఎస్ కు అర్హత పొందిన 150 మంది దరఖాస్తు దారులకు ప్రతి రోజు ఫోన్ ద్వారా సమాచారం అందజేయాలన్నారు. ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియలో పాల్గొనాలని తెలియజేయడం తో పాటు జూనియర్ అసిస్టెంట్ లు రోజు 30 మంది దరఖాస్తులను పరిశీలించాలని ఆదేశించారు. ఆప్ ద్వారా సమాచారాన్ని నమోదు చేయాలని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఏ సి పి యెర్షాద్ ,టి పి ఎస్ లు అనిల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఫైలింగ్ విధానం న్యాయవాదులకు అత్యంత అనుకూలం

### న్యాయవాదికి కంప్యూటర్ పరిజ్ఞానం తప్పని సరి అవసరం

### ప్రతి ఒక్క న్యాయవాది కంప్యూటర్ పట్ల అవగాహన పెంచుకోవాలి

### భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరు సురేష్ కుమార్




భూపాలపల్లి, మార్చి 01, మేజర్ న్యూస్ సూర్య: ఈ ఫైలింగ్ విధానం న్యాయవాదులకు అత్యంత అనుకూలంగా ఉంటుందని భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరు సురేష్ కుమార్ అన్నారు. శని వారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు ప్రాంగణంలో అన్ లైన్ లో కేసులు ఫైల్ చేసే విధానం పై న్యాయవాదులకు శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ బాబు, సినియర్ జడ్జి జైరామ్ రెడ్డిలు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న భూపాలపల్లి జిల్లా




బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరు సురేష్ కుమార్ మా ట్లాడుతూ ఈ ఫైలింగ్ ద్వారా న్యాయవాదులు ఒకే సారి అన్ని కోర్టులలో కేసులు వేయడం కాఆనీ వాదనలు వినిపించడం కానీ చాలా సులువుగా ఉంటుందని తెలిపారు. ఎంతో సమయం ఆదా అవుతుందని పేర్కొన్నారు. న్యాయవాది తన యొక్క ఎన్రోల్మెంట్ నెంబర్ ఫోన్ , మెయిల్ ఐడి ల ద్వారా తమ యొక్క వివరాలను అన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకుని లాగిన్ అయ్యి తన కేసులను స్కానింగ్ చేసి వేయడం ద్వారా అత్యంత అనుకూలంగా , సులువగా ఉంటుందని చెప్పారు. గతంలో కరోనా మహమ్మారి కారణంగా లాక్ డౌన్ ఉన్న సమయంలో న్యాయ స్థానాలు భౌతికంగా పని చేయకుండా కేవలం అన్ లైన్ విధానం ద్వారానే పని చేశాయని తెలిపారు. అప్పుడు న్యాయవాదులు కొంత మేరకు ఈ ఫైలింగ్ విధానం అమల్లోకి రావడం కారణంగా ఆ సేవలను వినియోగించుకున్నారని తెలిపారు. భవిష్యత్తులో అన్ని కేసులు కూడా ఈ ఫైలింగ్ విధానంలో ఫైల్ చేయాల్సి ఉంటుం దన్నారు. అలాగే ఆర్గుమెంట్స్ తన వాదలను కూడా ఈ ఫైలింగ్ ద్వారా ప్రత్యేకంగా లైవ్ టెలికాస్ట్ విధానంలో వాదనలు వినిపించాల్సి ఉంటుందని తెలిపారు. తప్పని సరిగా న్యాయవాదికి కంప్యూటర్ పరిజ్ఞానం అవసరమని లేని పక్షంలో వృత్తిలో కొనసాగలేని స్థితి వస్తందన్నారు. ప్రతి ఒక్క న్యాయవాది కంప్యూటర్ పట్ల అవగాహనన పెంచుకొని ఉపయోగం లోకి రావాలని భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరు సురేష్ కుమార్ అన్నారు. సమావేశంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

## ప్రతిరోజు 50 మంది కూలీలు తగ్గకుండా

# పనికి వచ్చేలా చూడాలి



### నర్సరీలలో రోజుకు రెండు సార్లు వాటరింగ్ చేయాలి

### ఎక్కడైనా మొక్కలు చనిపోతే వాటి స్థానములో కొత్త మొక్కలు నాటించాలి

### పరకాల ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు

పరకాల, మార్చి 01, మేజర్ న్యూస్ సూర్య: ప్రతి రోజూ 50 మంది కూలీలు తగ్గకుండా పనికి వచ్చేలా చూడాలి మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అన్నారు. శనివారం కమీషనర్ పంచాయతీ రాజ్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టెలికాన్ఫరెన్స్ తీసుకుని ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులను పూర్తి చేయడానికి ప్రతి రోజూ 50 మంది కూలీలు తగ్గకుండా పనికి వచ్చేలా చూడాలని ఆదేశాలు జారీ చేసినందున మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు పరకాల మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పంచా యతీ కార్యదర్శులు, ఫీల్ అసిస్టెంట్లు , ఇ.జి.ఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి అన్ని గ్రామాలలో సోమవారం నుంచి కూలీల సంఖ్యను పెంచాలని నర్సరీలలో రోజు రెండుసార్లు వాటరింగ్ చేయాలని, ప్రైమరీ బెడ్లలో విత్తనాలు వేసి ఉంచాలని చెప్పారు.అలాగే ప్లాంటేషన్ కు సంబంధించి గత మూడు సంవత్సరాలుగా పెట్టిన మొక్కలన్నింటికీ రెగ్యులర్ గా నీళ్ల పట్టాలని, ఎక్కడైనా మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటించాలని తెలిపారు. ట్యాంకర్ పేమెంట్లు రెగ్యులర్గా చేయించాలని ఆదేశించారు. ఇంకా ఎవరికైనా ఉపాధి హామీ పనులు మంజూరీ అవసరం ఉన్నట్లయితే అట్టి పనులన్నీ కూడా రెండు రోజులలో ఎస్టిమేషన్ పూర్తి చేసి శాంక్షన్ కి పంపించ వలసిందిగా ఆదేశించారు. ప్రతి గ్రామంలో కూడా దండోర వేయించి ఉపాధి హామీ కూలీలకు పనులు ప్రారంభిస్తున్నట్లుగా సమాచారం ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

అనంతరం గ్రామాలలో నీటి ఎద్దడి రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని ఏదైనా ఇబ్బంది ఉంటే ముందుగానే పై అధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు. ఈనెల 15 వరకు గ్రామాలలో వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని ప్రతి రోజూ సానిటేషన్ పనులను పర్యవేక్షించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. సమావేశంలో ఏ.పీ.ఓ ఇందిర, ఈసీ రజనీకాంత్, టెక్నికల్ అసిస్టెంట్లు నాగరాజు,సుమలత పంచాయతీ కార్యదర్శులు ,ఫీల్ అసిస్టెంట్లు, మేట్లు తదితరులు పాల్గొన్నారు




# వీరులకు ఎన్నడూ మరణం లేదు

### జాతి ఉన్నంతకాలం సజీవంగానే జీవించి వుంటారు

### ఎంఎస్పీ ములుగు జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ

వెంకటాపూర్(రామప్ప) మార్చి 1 మేజర్ న్యూస్ సూర్య:ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో తాళ్లపాడు సెంటర్ వద్ద మాదిగ అమర వీరుల దినోత్సవ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్షు డు మోరే లింగ స్వామి మాదిగ,ఎంఎస్పి వెంకటాపూర్ మండల అధ్యక్షుడు దొమ్మటి రమేష్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంఎస్పీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన అమరులను స్మరిస్తూ మాదిగ అమరవీరుల నివాళులర్పించారు.మాదిగ జాతి భవిష్యత్తుపై ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమరుల త్యాగాలు మరువలేనివని మాదిగ వీరుల మరణం లేదు.జగతి ఉన్నత కాలం సజీవంగా జీవించి ఉంటారని, అమరుల ఆశయ సాధన కోసం పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ సారధ్యంలో జరిగే ప్రతి పోరుకు మాదిగలు సమసిద్ధమై ఉండాలని,లక్ష డప్పుల వేల గొంతుల మాదిగల మహా ప్రదర్శనకు మాదిగలు సిద్ధమై ఉండాలని,మాదిగల విజయం అమరులకు అంకితమని మాట్లాడటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మొదటి తరం నాయకులు చంటి భద్రయ్య మాదిగ,కుక్క అశోక్ మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చరణ్ మాదిగ, మామిడి విజయ్,మామిడిపల్లి విజయ్ మాదిగ,కాలేసి రాజ్ కుమార్,కాడపాక తనుష్, జన్ను రాజశేఖర్,గడ్డమీది రమేష్ మాదిగ,అల్లకొండ కుమార్, వెంకటాపూర్ గ్రామ అధ్యక్షుడు కాలేసి కిరణ్, కులపెద్దలు గాజుల శ్రీనివాస్,గడ్డమీది భాస్కర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# రామాలయంలో అన్నదానం



మరిపెడ,మార్చి 01,మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ సీతారామాం జనేయ స్వామి దేవాస్థానం (రామాలయం బంగ్లా)లో ఆంజనేయస్వామి నక్షత్రం (పూర్వభాద్ర నక్షత్రం) సందర్భంగా శనివారం భక్తులకు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు సుదర్శన్ బట్టార్ ఆధ్వర్యంలో స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు,విశేష పూజలు చేశారు.అనంతరం 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీవారు మాట్లాడుతూస్వామివారి ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలన్నారు.అన్నం పరబ్రహ్మ స్వరూ పమని, అన్నార్థులకు అన్నదానం చేయడం ఎంతో ముఖ్యమన్నారు.అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి,కోశాధికారి వుల్లి శ్రీనివాస్,వెంపటి వెంకటేశ్వర్లు,బోనగిరి సత్యనారాయణ,బోడ రూప్లా నాయక్,డిష్ నరసింహారెడ్డి,కొంపెల్లి వేణుగోపాల్ రెడ్డి,గూడూరు నాగేశ్వరరావు,బూర్గుల దిలీప్,బికె చారీ,గ్రరెపెల్లి జానకి రాములు, నరసయ్య,గ్రరెపెల్లి నాగేష్, ఎర్రమళ్ళ వెంకన్న,రాంబాబు,ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## ఫ్రైవేట్ డీలర్లకు యూరియా కేటాయించాలి

## - యూరియా కొరతతో రైతాంగం ఇక్కట్లు

## - ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కాలం శ్రీనివాసరెడ్డి



మరిపెడ,మార్చి 01,మేజర్ న్యూస్(సూర్య): మార్కెట్లో యూరియా కొరత వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని,గతంలో మాదిరి యూరియాలు ఫ్రైవేట్ డీలర్లకు కేటాయించాలని ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ మరిపెడ మండల అధ్యక్షుడు కాలం శ్రీనివాసరెడ్డి శనివారం ఓ ప్రకటనలో కోరారు.యాసంగి సమయంలో రైతులకు అవసరమయ్యే మేరకు యూరియాను ప్రభుత్వ అందుబాటులో ఉంచిందని అయితే సొసైటీల ద్వారానే యూరియా సరఫరా జరుగుతూ ఉండడంతో సమయానికి రైతులకు యూరియా అందడం లేదని అన్నారు.దీనివల్ల రైతులు పంట నష్టపోయే ప్రమాదం వస్తుందని,మరో 15 రోజులపాటు యూరియాకు డిమాండ్ ఉండాలన్న సమయంలో సబ్ డీలర్లకు యూరియా సరఫరా చేయాలని కోరారు.జిల్లా కలెక్టర్ తో పాటుగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి రైతులకు మేలు జరిగేలా చూడాలని పేర్కొన్నారు.

## పశువుల దొంగలు అరెస్టు



డోర్నకల్ మార్చి 01: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ మండలంలోని బూరుగుపాడు గ్రామ నివాసి అయిన షేక్.జమాల్ గత పదిరోజుల క్రితం తన వ్యవసాయ భూమి వద్ద కట్టేసిన తన పశువులు ఒక గేదే,ఒక ఆవు,ఒక చిన్న దూడ కనిపించకపోవడంతో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదుచేయగా కేసు నమోదుచేసి విచారణ జరిపి దుబ్బతండా గ్రామానికి చెందిన భూక్య. మహేష్,బూరుగుపాడు గ్రామానికి వీరబాబు గుర్తించి వారిని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తము కోర్టుకు పంపినట్లు డోర్నకల్ ఎస్సై ఉమా తెలిపారు.

# మాదిగ అమరవీరులకు ఘన నివాళులు





కమలాపూర్ మార్చ్ 01 మేజర్ న్యూస్ సూర్య :- ఎస్సీ వర్గీకరణ పోరులో అమరులైన మాదిగ అమరవీరులకు కమలాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఎమ్మార్పీఎస్ కమలాపూర్ మండల అధ్యక్షుడు ముత్యాల రమేష్ మాదిగ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్ల రాజు మాదిగ హాజరై మాట్లాడారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఎస్సీల రిజర్వేషన్ల వర్గీకరణ కోసం 30 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేశారని ఆ పోరాటంలో ఎంతోమంది మాదిగలు అమరులయ్యారని అన్నారు. ఆగస్టు 1న సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం తో ఆ తీర్పును స్వాగతిస్తూ వర్గీకరణ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన మాదిగ అమరవీలకు మందకృష్ణ మాదిగ అంకితం చేస్తున్నామని ఢిల్లీలో ప్రకటించడం జరిగిందన్నారు. మాదిగ అమరవీరుల ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచిస్తూ శనివారం మాదిగ అమరవీరుల ఘనంగా నిర్వహించాలని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు. పూర్తిస్థాయి వర్గీకరణ అమలు కోసం రాబోయే రోజుల్లో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. చరిత్రలో ఏ జాతి కోసం ఎవరు ప్రాణాలర్పించలేదని తెలంగాణ స్వరాష్ట్రం కోసం ఎలాగైతే ప్రాణాలు ఇచ్చారో సి వర్గీకరణ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం నిర్వహించి అసువులు బాసరని కొనియాడారు. వారి అమరత్వాన్ని పునికి పుచ్చుకొని జాతి ఐక్యత కోసం పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు చిలువేరు సంపత్ మాదిగ, జిల్లా కార్యదర్శి శనిగరపు రవీందర్ మాదిగ, జిల్లా నాయకులు నద్దునూరి ప్రసాద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు ఇసంపల్లి రమేష్ మాదిగ, మండల కార్యదర్శి చంద్రమౌళి మాదిగ, సీనియర్ నాయకులు ప్రభాకర్ మాదిగ, పుల్ల శ్రీనివాస్ మాదిగ, అంకిల్ల రాజమల్లు మాదిగ,పెరుక శ్రీనివాస్ మాదిగ, అంబటి భూమయ్య, మాట్ల శంకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయుడికి డాక్టరేట్

భీమదేవరపల్లి, మార్చి 01(మేజర్ న్యూస్ సూర్య):భీమదేవరపల్లి మండలంలోని ముస్తఫాపూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఏనుగు మల్లారెడ్డికి ఢిల్లీ కేంబ్రిడ్జి డిజిటల్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. సామాజిక సేవ విభాగంలో యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది. శనివారం ఢిల్లీలో జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో మల్లారెడ్డి గౌరవ డాక్టరేట్ స్వీకరించారు. తెలంగాణ ఉద్యమంలో మల్లారెడ్డి చురుకుగా పాల్గొన్నారు. వీర తెలంగాణ ప్రజా వేదిక కన్వీనర్, తెలంగాణ విద్యావంతుల వేదిక ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా జేఏసీ ప్రధాన కార్యదర్శిగా సేవలు అందించారు. 1997 లో వీర తెలంగాణ ప్రజా వేదిక ద్వారా హుస్నాబాద్ లో శంఖారావం పూరించారు. 2001 నుండి తెలంగాణ వచ్చేవరకు తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. అంతేకాకుండా జగిత్యాల జిల్లా నమలికొండ ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తిస్తూ, మౌలిక వసతుల కోసం సొంతంగా ఆరు లక్షల రూపాయలు కేటాయించి పాఠశాల అభివృద్ధికి కృషి చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమాన్ని 1 నుండి 5



తరగతులకు 2012 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే మల్లారెడ్డి ప్రారంభించినారు. మల్లారెడ్డి డాక్టరేట్ పట్టా సాధించినందుకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ఎంతో మంది అమరవీరుల ప్రాణత్యాగాల ఫలితమే ఎస్సీవర్గీకరణ



## మాదిగలమండల అధ్యక్షులుతుళ్ళవెంకన్న

## ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం

నెల్లికుదురుమార్చి1 మేజర్ న్యూస్(సూర్య) ఎంతోమంది అమరవీరులప్రాణ త్యాగాల ఫలితమే ఎస్సీ వర్గీకరణచట్టం అనిమాదిగల మండల అధ్యక్షులు తూళ్ళ వెంకన్న అన్నారు.మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుమేరకుశనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లోమండల అధ్యక్షులు వెంకన్న అధ్యక్షతన మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి, అమరవీరుల చిత్రపటానికిపూలమాలలువేసినివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూఎంతోమంది మావయ్య గారు పోరాడి అమరులైనవారి త్యాగాలను స్మరించుకునే విధంగా ఎస్సీ వర్గీకరణ చట్టం రాబోతున్నదనిఅన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శివంగాల ఈశ్వర్,ఉపాధ్యక్షులు మాతంగిహరీష్,హెచ్ అశోక్,మండల కార్యదర్శిగాదెకృష్ణ,గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడుహెచ్ రవి,ఎస్సీ ఉపకులాలైనటువంటి బైండ్ల రాష్ట్ర కార్యదర్శి జిలకర యాలాద్రి,బోల్లం ఎల్లయ్య,వెంకన్న,మధు,సైదులు,యాకయ్య,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వాయిదా పడ్డ పద్మశాలి గ్రామ, మండల కమిటీ ఎన్నిక



శాయంపేట, మార్చ్ 1, మేజర్ న్యూస్ సూర్య : పద్మశాలి కుల గ్రామ, మండల కమిటీలను అనివార్య కారణాలవల్ల వాయిదా వేసినట్లు హనుమకొండ పద్మశాలి సంఘ జిల్లా అధ్యక్షులు చందా మల్లయ్య తెలిపారు. వాయిదా పడిన గ్రామ, మండల కమిటీలను ఈ నెల 9వ తారీఖున వేయనున్నట్లు తెలియజేశారు. గ్రామ, మండల కమిటీ ఎన్నికలకు పద్మశాలి యువకులు, నాయకులు 9వ తారీఖున జరిగే ఎన్నికకు గ్రామ, మండల పద్మశాలీలు తొమ్మిదవ తారీకు ఆదివారం రోజున మధ్యాహ్నం 12 గంటలకు మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘంలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక మినిమం వేజెస్ కమిటీ మెంబర్ భాసని చంద్రప్రకాష్, జిల్లా పద్మశాలి సంఘ జనరల్ సెక్రెటరీ పాశి కంటి రాజేంద్రప్రసాద్, యువజన నాయకుడు బిల్లా యాదగిరి, నాయకులు కందగట్ల రవి,దిడ్డి రమేష్, సామల మధుసూదన్, వావిలాల వేణుమాధవ్, బాసని లక్ష్మీనారాయణ, సామల రవీందర్, వంగరి సాంబయ్య, బాసని రవి, మార్కండేయ, చిందం రవి, గుర్రం అశోక్, పద్మశాలి కుల యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాక్సినేషన్ క్రమం తప్పకుండా వేయాలి

### - మరిపెడ పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి



మరిపెడ,మార్చి 01,మేజర్ న్యూస్(సూర్య):పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు క్రమం తప్పకుండా వ్యాక్సినేషన్ ఇవ్వాలని వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి అన్నారు.శనివారం ఆయన మరిపెడ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం పరిధిలోని గాలివారిగూడెం గ్రామంలో జరుగుతున్న సార్వత్రిక వ్యాధి నిరోధక కార్యక్రమాన్ని (యూనివర్సల్ ఇమ్యూనైజేషన్ సెషన్) సందర్శించారు.వ్యాక్సిన్ కారియర్,వ్యాక్సిన్ కండిషన్ చూసి వ్యాక్సిన్ డ్యూ లిస్ట్ వెరిఫికేషన్ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ అప్పడే పుట్టిన పిల్లల నుండి 16 సంవత్సరాల పిల్లల వరకు, ప్రతి గర్భిణీ స్త్రీకి తప్పనిసరిగా వ్యాక్సిన్ కార్యక్రమం ప్రతి బుధవారం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో,ప్రతి శనివారం ప్రణాళిక ప్రకారం వివిధ గ్రామాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు చంద్రకళ,ఆశ ఆరోగ్య కార్యకర్త జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన నాగుర్ల...



నడి కూడ మార్చి 1 మేజర్ న్యూస్ సూర్య: నడకూడ మండలం, నర్సక్క పల్లి గ్రామానికి చెందినటువంటి గోరంటల సమ్మక్క,తలగంప సారయ్య,చిరిక సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శనివారం గ్రామ ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి తో నాయకులు జెండా రాజేష్,కౌడగాని నర్సింగరావు,నాగుర్ల సంతోష్,నాగుర్ల ధర్మారావు,వరికెల కిషన్ రావు,శ్రీధర్ రెడ్డి, చంద్రా రెడ్డి, కిషన్ రావు,దేవా రావు,శివరావు, దేవేందర్, నరేష్, బిక్షపతి, ఐలయ్య, సదయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేలోనిఎన్యుమరేటర్లకు ప్రభుత్వం వెంటనే రెమ్యూనరేషన్ చెల్లించాలి

### .డిటిఎఫ్ మండలాధ్యక్షులు రాజు

### రెమ్యూనరేషన్ చెల్లించాలంటూ ఎంపీడీవోకి వినతి పత్రం అందజేసినమండల శాఖ



నెల్లికుదురు మార్చి1 మేజర్ న్యూస్(సూర్య) సమగ్ర సర్వేలోపాల్గొన్న ఎన్యూమరేటర్లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రేమ్యూనరేషన్ చెల్లించాలని డిటిఎఫ్ మండల అధ్యక్షులురాజు అన్నారు.శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బాలరాజుకు ప్రభుత్వం వెంటనే రెమ్యూనరేషన్ చెల్లించాలని డిటిఎఫ్ మండల అధ్యక్షులు రాజు,ప్రధాన కార్యదర్శి సుధాకర్,సభ్యులు సంజీవరావువినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకుఅకౌంట్లో డబ్బులుజమచేస్తామని ఎకౌంట్ నెంబర్లు తీసుకొని మూడు నెలలు గడిచినఇంతవరకు చెల్లించలేదనిఅన్నారు.నవంబర్ నెలలో9 10 1517 24 తేదీలలో సాధారణ సెలవుఅంటేపని దినం కాకపోయినా ఎన్యుమరేటర్లుగా పనిచేసిన ఉపాధ్యాయులకు ఎంపీడీవో సహకరించిడ్యూటీ సర్టిఫికెట్లు జారీ చేసి ఐదురోజులుసీసీఎల్ మంజూరుచేయాలనికోరారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ అందివ్వాలని కోరారు.

## కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించిన నాబార్డు అధికారులు




వరంగల్ , మార్చి1 మేజర్ న్యూస్(సూర్య) పి.వి.నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యం లోని కృషి విజ్ఞాన కేంద్రాన్ని నాబార్డ్ సంస్థ అధికారులు సందర్శించారు. నాబార్డ్ జనరల్ మేనేజర్ రమేష్ బాబు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలోని రైతులకు వ్యవసాయం మరియు అనుబంధ రంగాలలో ఉపయోగపడే వ్యాపారాలను గురించి చర్చించారు.డా. సిహెచ్ సౌమ్య,సేద్యవిభాగ శాస్త్రవేత్త కె.వి.కె కార్యక్రమములను తెలియజేస్తూ కస్టమ్ హైరింగ్ సెంటర్ ద్వారా వ్యవసాయ యంత్రాలు పరికరాలను అద్దెకు ఇవ్వొచ్చని చెప్పారు. డా. గణేష్ ,మత్స్య శాస్త్రవేత్త బయో ఫ్లాగ్ చేపల పెంపకాన్ని వివరించారు.అనంతరం అధికారులు యూనిట్ ను సందర్శించి,యూనిట్ ను స్థాపించడానికి ఖర్చు,మేత, నిర్వహణ ఖర్చు ఆదాయ వివరాల గురించి తెలుసుకోవడం జరిగింది. డా. సాయి కిరణ్ ,పశు వైద్య శాస్త్రవేత్త పెరటి కోళ్ల వ్యాపారాన్ని గురించి తెలియజేశారు.సందర్శనలో భాగంగా కృషి విజ్ఞానకేంద్రం వారి సాంకేతిక సహకారంతో సింగారం గ్రామంలో ఏర్పాటు చేయబడిన బయోఫ్లాక్ యూనిట్ని సందర్శించి రైతు యొక్క అనుభవాలు మరియు నిర్వహణ పద్ధతుల గురించి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో రమేష్ బాబు జనరల్ మేనేజర్ నాబార్డ్, హరిహరన్ మేనేజర్, కామేశ్వరరావు అసిస్టెంట్ మేనేజర్, ఆర్యన్ కన్సల్టెంట్,చంద్రశేఖర్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్,నాబార్డ్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హసన్పర్తి లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పుష్పాభిషేకం.




హసన్ పర్తి, మార్చి 01, మేజర్ న్యూస్ (సూర్య).ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల కల నెరవేరిన సందర్భంగా హసన్పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి ఆధ్వర్యంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅ తిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞత తెలియజేశారు. నరేంద్ర మోడీ చిత్రపటానికి పుష్పాబిషేకం చేశారు. అనంతరం కార్పొరేటర్ శివకుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో గాని, బిఆర్ఎస్ పాలనల్లో గాని ఇంత అభివృద్ధి ఎప్పుడు జరగలేదు. కేవలం నరేంద్ర మోడీ సమక్షంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి జరుగుతుంది అని అన్నారు. రైల్వే, రోడ్ల నిర్మాణం, ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు ఈ10 సంవత్సరాలలో జరిగాయి. హసన్పర్తి స్మార్ట్ సిటీ కింద ఐదు కోట్ల రూపాయలు అభివృద్ధి కార్యక్రమాలకు ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా మన వరంగల్ జిల్లాకి మామునూర్ ఏర్పోర్ట్ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మారుపెల్లి రామచంద్ర రెడ్డి, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమార్ స్వామి, మాజీ ఎంపిటిసి పిట్టల కుమార్ స్వామి, రైల్వే బోర్డు మెంబర్స్ దాసరి రాజు, మేకలహరి శంకర్, తాళ్ల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలే కాంగ్రెస్ పార్టీకి కీలకం

## సమన్వయంతో పనిచేస్తే గెలుపు మనదే

### కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి సతీష్



పెద్దవంగర,మార్చి 01, (సూర్య న్యూస్ )రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలే కాంగ్రెస్ పార్టీకి కీలకమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓరుగంటి సతీష్ అన్నారు. శనివారం మండలంలో ఉప్పరగూడెం గ్రామ ఇంచార్జ్ ఓరుగంటి సతీష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఓరుగంటి సతీష్ మాట్లాడుతూ. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విభేదాలు లేకుండా అందరు కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ టీ సెల్ మండల అధ్యక్షులు బానోత్ సీతారాం నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు దుంపల ఉప్పలయ్య, మండల సీనియర్ నాయకులు శ్యామ్, గ్రామ యువజన అధ్యక్షులు ముస్కు శోభన్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీరామ్ సాంబయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమా ఉప్పలయ్య, ముస్కు శశిరెడ్డి, దుంపల అశోక్,ముస్కు అశోక్, అని శెట్టి రమేష్, వేముల యాకన్నా, మల్లయ్య,పెద్ది ఉప్పలయ్య,పాశం శ్రీను, నారాయణ, దుంపల బాలరాములు రామానుజం, వేముల బిక్షం ,సాయి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సుమంత్ రెడ్డి మృతి
## భార్య స్కెచ్ కు భర్త మృతి





వరంగల్ , మార్చి1 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ లో దాడికి గురైన డాక్టర్ సుమంత్ రెడ్డి మృతి చెందారు.వరంగల్ ఏజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. గత నెల 20వ తేదీన సుమంత్ రెడ్డిపై దాడి జరిగిన విషయం వరంగల్ లో సంచలనం రేపిన విషయం తెలిసిందే. సుమంత్ రెడ్డి భార్య మరియా తో పాటు ప్రియుడు శామ్యూల్, సహకరించిన కానిస్టేబుల్ రాజు కుమార్ లను ఇప్పటికే అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. సుమంత్ రెడ్డి తలపై బలంగా కొట్టడంతో సుమంత్ రెడ్డి మరణించినట్లు వైద్యులు తెలిపారు.భార్య వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని భావించి భార్య ఫ్లోరా మరియా ప్రియుడు తో కలిసి భర్త సుమంత్ రెడ్డి హత్యకు స్కెచ్ వేసి దాడి చేయించిన విషయం పోలీసుల విచారణలో నిర్ధారించారు ఈ ఘటనలో గాయపడిన సుమంత్ రెడ్డి గత కొన్ని రోజులుగా చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి మరణించినట్లు ఎంజిఎం డాక్టర్లు నిర్ధారించారు.సుమంత్ రెడ్డి మరణవార్తను జీర్ణించుకోలేక వారి కుటుంబంలో విషాద ఛాయలు అలుము కున్నాయి.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న ముల్కనూర్ పోలీసులు
## కానిస్టేబుల్ వెంకన్నపై ప్రశంసల జల్లు



భీమదేవరపల్లి, మార్చి 01(మేజర్ న్యూస్ సూర్య):నడవలేని స్థితిలో వారం రోజులుగా రోడ్డు పక్కన ఉన్న ఓ మహిళను ఆసుపత్రిలో చేర్చి ముల్కనూర్ పోలీసులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ పాల డెయిరీ సమీపంలో రోడ్డు పక్కన వారం రోజులుగా ఓ మహిళ నడవలేని స్థితిలో పడి ఉంది. సమాచారం తెలుసుకున్న ముల్కనూర్ పోలీసులు తక్షణమే స్పందించారు. ఎస్ఐ సాయిబాబు అందుబాటులో లేకపోయినా, తన సిబ్బందితో 108 అంబులెన్స్ లో బాధితురాలిని చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఆమె వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం కొంకలపల్లి గ్రామానికి చెందిన మైలారం అలివేల (55) గా పోలీసులు గుర్తించారు. మహిళకు సపర్యలు చేసి, మానవత్వం చూపిన కానిస్టేబుల్ వెంకన్న పై జనాలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవాడికి అందేలా చూడాలి



**స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపే**
**లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ సభలు..**
**లక్ష్మీపురంలో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం**
**హాజరైన మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి.**

పరకాల రూరల్ మార్చి 1 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై గ్రామాలలో ప్రజలకు ప్రతి ఇంటి ఇంటికి వివరించాలి పరకాల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి అన్నారు. శనివారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మండలం లక్ష్మీపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశం గ్రామ కమిటీ అధ్యక్షుడు పుట్టరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి మండల సమన్వయ కమిటీ సభ్యులు హాజరయ్యారు. సమావేశంలో కట్కూరి మాట్లాడుతూ లక్ష్మీపురం గ్రామానికి మంజూరైన నిధులు సంక్షేమ పథకాలపై కార్యకర్తలకు వివరించారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందేలా చూడాలని స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని గ్రామంలో కాంగ్రెస్ జెండా రెపరెపలు ఆడాలని గ్రామంలో అభివృద్ధి పనుల విషయంలో తీర్మానం చేసుకోవాలని తెలియజేశారు. గ్రామాలలో గ్రూపు రాజకీయాలకు తావు లేకుండా అందరూ కలిసికట్టుగా ఒకే సిద్ధాంతంతో ఎమ్మెల్యే రేవూరి నాయకత్వంలో పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ దాసరి బిక్షపతి మండల సమన్వయ కమిటీ సభ్యులు మాజీ ఎంపీపీ స్వర్ణలత, పల్లెబోయిన శ్రీనివాస్ అల్లం రఘు నారాయణ, బొజ్జం రమేష్ ష్, నీరటి అశోక్,కొలపాక చందు, సీనియర్ నాయకుడు అంబీరు మహెందర్ మరియు లక్ష్మీపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. .

# వికాస్ హై స్కూల్ లో వీడుకోలు వేడుక



దామెర:సూర్య(మేజర్ న్యూస్)మండలంలోని వికాస్ హై స్కూల్ లేదల్ల గ్రామంలో నిర్వహించిన కార్నివాల్ నైట్ కార్యక్రమంలో ఎస్ఐ కొంక అశోక్ మరియు దామెర ఏఈ గుర్రం రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.వికాస్ పాఠశాలకు చెందిన ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులు వారి తల్లిదండ్రులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి పాఠశాలలో జరిగిన అనేక అనుభవాలను పంచుకున్నారు. అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఉర్రూతలూగించాయి. విద్యార్థులను ఉద్దేశించి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎస్ఐ కొంక అశోక్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ సంకల్పబలం ఉంటే మీ యొక్క లక్ష్యానికి పూల బాట పరుస్తుందని చెప్పడం జరిగింది. అలాగే వికాస్ హై స్కూల్ కరస్పాండెంట్ ఎండి అక్బర్ విద్యార్థులను ఉద్దేశించి కష్టపడి చదువుకుంటే ఉన్నత స్థానానికి చేరుకోవచ్చు. చదువుకు పేదరికం ఆటంకం కాదు అని పేదరికంలో జన్మించిన ఎందరో మట్టిలో మాణిక్యం లాగా మెరిసారని అదేవిధంగా మీరు కూడా మీ లక్ష్యాన్ని చేరుకోవాలని విద్యార్థులను ఆశీర్వదించారు.
ఈ కార్యక్రమంలో యాకూబ్ పాషా,శ్రీజ, యశ్వంత్,సంగీత, మరియు లింగు నాయక్ మొదలగు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# మాదిగ అమరవీరులకు ఘన నివాళి అర్పించిన గబ్బెట శ్రీనివాస్ మాదిగ




కాజీపేట మార్చి 1 మేజర్ న్యూస్ (సూర్య) కాజిపేట్ చౌరస్తా లో మాదిగ మహాజనుల వేదిక ఆధ్వర్యంలో ఏ.బి.సి.డి వర్గీకరణ పోరులో అమరులైన మాదిగ అమరవీరులకు శ్రద్ధంజలి గటిస్తూ అమరవీరుల చిత్రపటానికి పూలమాలు వేస్తూ నివాళులు అర్పించి, 2 నిముషాలు మౌనం పాటించిన గబ్బెటి శ్రీనివాస్ మాదిగ, మాదిగ సోదరుడు. ఈ సందర్భంగా మాదిగ మహాజనుల వేదిక కన్వీనర్ గబ్బేట శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ 2009 లో ఏ.బి.సి.డి వర్గీకరణ చేయాలనీ సురేందర్ మాదిగ, దామోదర్ మాదిగ, మహేష్ మాదిగలు అమరులైనారు అని, అలాగే మార్చి 1 ని మాదిగ అమరవీరుల దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని మాదిగ మహాజనుల వేదిక ప్రభుత్వన్ని కోరుతున్నామని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో బొల్లె కుమార్, ఆరూరి సాంబయ్య, మేకల రవి, ఇమ్మడి రవి, బరిగేల వినయ్, గాదెపాక రమేష్, బొడ్డు సదానందం, మాచర్ల జయాకర్, కుమ్మరి ప్రతాప్, ఇమ్మడి బాబు, సిరిపాక కుమార్, గబ్బేట ఎల్లేష్, కాళేశ్వరం శ్రీకాంత్, గాదెపాక రాజు, బొడ్డు దేవయ్య, మేకల మల్లికార్జున్, గబ్బేట కరుణ్ ( సిద్దు), కుమ్మరి రాజు, బోయజ్ కాదసి రామస్వామి, నల్ల వెంకటేష్, కుమ్మరి బాబు, ఈదురు అనిల్ కుమార్, బొల్లె శ్రీనివాస్, బస్కె తిరుపతి, కోర్నెలు, గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాలీ బైక్ డి.. యువకుడికి తీవ్ర గాయాలు

మరిపెడ,మార్చి 01,మేజర్ న్యూస్(సూర్య):ట్రాలీ బైకు ఎదురెదురుగా ఢీ కొని యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం జాతీయ రహదారి 563 పై ఆళ్లగడ్డ తండా స్టేజి సమీపంలో శనివారం సాయంత్రం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మరిపెడ మండలం బోట్యా తండా కు చెందిన ధరంసోత్ నవీన్ (30) వంట మాస్టర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.కాగా శనివారం పని నిమిత్తం మండల కేంద్రమైన మరిపెడకు వచ్చాడు. అనంతరం తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా జాతీయ రహదారి 563 పై ఆర్లగడ్డ తండా స్టేజి సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రాలీ వాహనం ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో నవీన్ కు బలమైన కాయలు కాగా హుటాహుటిన 108 లో మానుకోట ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో వరంగల్ ఎంజిఎంకు తరలించినట్లు సమాచారం. నవీన్ కు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## మాదిగ అమరవీరులను మననం చేసుకుందాం

### మాదిగ అమరవీరులకు ఘన నివాళులు



భీమదేవరపల్లి, మార్చి 01(మేజర్ న్యూస్ సూర్య):ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్ల నుంచి పోరాడి అదే మార్గంలో అమరులైన మాదిగ అమరవీరులను మననం చేసుకుందామని ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతి కోసం వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం అమరులు చేసిన పోరాటం మరవలేనిదన్నారు. ప్రతి సంవత్సరం మార్చి 1 న మాదిగ అమరవీరుల దినోత్సవం గా పరిగణిస్తూ, గ్రామాల్లో అమరవీరుల సంస్మరణ సభ జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కడారి ప్రభాస్, మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ ఎల్తూరి ప్రేమ్ రాజ్, నాయకులు మాడుగుల అశోక్, కొడముంజ మహేందర్, అంబాల చక్రపాణి, ఐలపాక స్వామి, వేల్పుల పాపక్క, తూముల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణ సంఘం అధ్యక్షుడిగా కుంచం ఐలయ్య



కాజీపేట మార్చ్ 1 మేజర్ న్యూస్ (సూర్య) స్వామి వివేకానంద గృహనిర్మాణ కార్మిక సంఘం కాజీపేట డివిజన్ అధ్యక్షుడిగా కుంచం ఐలయ్య, ప్రధాన కార్యదర్శిగా చిట్టి అశోక్ ను కాజీపేట గృహ నిర్మాణం సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కుంచం ఐలయ్య మాట్లాడుతూ కార్మికుడి సంక్షేమం, అభివృద్ధి కోసం పాటుపడతానని, కార్మికులందరికి అన్ని వేళల అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రతినెల 1వ తేదీన కార్మికులు ఎవరు గృహ నిర్మాణ పని చేయకూడదని నూతన కమిటీ నిర్ణయించినదని, ఎవరైనా కమిటీ నిర్ణయాన్ని ధిక్కరించినట్లయితే వారిపై కమిటీ నిర్ణయం మేరకు చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు. నూతనంగా మా కమిటీని ఎన్నుకున్నందుకు కార్మికులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ



పాలకుర్తి మార్చ్ 01 మేజర్ న్యూస్ (సూర్య ) పాలకుర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు రాసే ప్రథమ ద్వితీయ సంవత్సర విద్యార్థినులకు పెన్నులు మరియు ఎగ్జామ్ ఫ్యాడులను మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకుడు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గంట రవీందర్ సహకారంతో కస్తూర్బా పాఠశాలలో పాలకుర్తి ఎస్ఐ లింగారెడ్డి మరియు ఎంఈఓ పోతుగంటి నర్సయ్య లతో కలిసి ఘంటా రవీందర్ 150 మంది విద్యార్థినులకు, పెన్నులను మరియు ఎగ్జామ్ ఫ్యాడ్ లను బహుకరించారు, ఇట్టి కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ నవీన మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కులానికి సేవ చేద్దామనే ఆలోచన రావాలి





**జాతీయ అధ్యక్షులు కందకట్ల స్వామి**

**- డబ్బు ,చదువున్నా రాజకీయంగా లేరు**

**రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి**

**- స్థానిక సంస్థల్లో సత్తా చాటాలి**

**- మేయర్ గుండు సుధారాణి**

**- 17వ అఖిల భారత పద్మశాలి సంఘం,8 వ తెలంగాణ ప్రాంత మహాసభ సన్నాహక సమావేశం**

**- హాజరైన రాష్ట్ర, జిల్లా నాయకులు**

**- మహాసభ పోస్టర్ ఆవిష్కరణ**

హనుమకొండ ,మార్చి 01, మేజర్ న్యూస్ సూర్య,- నేను సైతం సమాజానికి, పద్మశాలి కులానికి సేవ చేద్దామనే ఆలోచన కు మన పద్మశాలి కులస్తులు రావాలని అప్పుడే మనకు మన కులానికి ప్రయోజనం చేకూరుతుందని అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందకట్ల స్వామి అన్నారు. ఈనెల 9న హైదరాబాదులోని నాంపల్లిలో నిర్వహిస్తున్న అఖిల భారత పద్మశాలి సంఘం మహాసభను విజయవంతం చేసేందుకు జిల్లాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఉమ్మడి వరంగల్, హనుమకొండ జిల్లాల సన్నాహక సమావేశాన్ని వరంగల్లోని చార్ బౌలి పద్మశాలి ఫంక్షన్ హాల్ లో అధ్యక్షులు బచ్చు ఆనందం, ఆడేవు రవీందర్ లు నిర్వహించగా రాష్ట్ర నాయకులు గుండు ప్రభాకర్ అధ్యక్షతన సమావేశం కొనసాగినది. ముఖ్య అతిథిగా విచ్చేసిన నగర మేయర్ గుండు సుధారాణి ప్రభాకర్ దంపతులు జాతీయ రాష్ట్ర నాయకులకు పుష్పగుచ్చం అందజేసి ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం మహాసభ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నగర మేయర్ సుధారాణి మాట్లాడుతూ ఏ ముఖ్యమంత్రి చేయలేని పనిని సీఎం రేవంత్ రెడ్డి చేశారని, కులగణన చారిత్రాత్మక నిర్ణయం అని, ఈ ధైర్యం ఎవరూ చేయలేరని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కుల బలం చాటాలని, పద్మశాలిలు ఐక్యంగా ఉంటూ సర్పంచ్, జెడ్పిటిసి, ఎంపిటిసి, కార్పొరేషన్ ఎన్నికల్లో సత్తా చాటాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలోనూ వరంగల్, కరీంనగర్ జిల్లాలే ప్రధాన భూమిక పోషించాయని గుర్తుకు చేశారు. సభ సక్సెస్ కోసం మనమంతా పాటు పడాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి మాట్లాడుతూ మన పద్మశాలి కులస్తుల దగ్గర డబ్బు, చదువు, తెలివి ఉన్నప్పటికీ రాజకీయంగా రాణించడం లేదని రాజకీయంగా రాణిస్తూ కుల బలాన్ని చాటాలనే ఉద్దేశంతో ఈ సభను నిర్వహిస్తున్నామని, ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుండి పద్మశాలి కులస్తులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 250 బస్సులను ఏర్పాటు చేస్తున్నామని 25 వేల మందితో సభను నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నామని పద్మశాలి కులస్తులు సభ సక్సెస్ కు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంచంద్రరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వద్నాల నరేందర్, హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు బచ్చు ఆనందం, ఆడెపు రవీందర్, తెలంగాణ ప్రాంత ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్, రాష్ట్ర నాయకులు తవుటం రవీందర్, యువజన సంఘం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి పోరాండ్ల కృష్ణ ప్రసాద్, కందికట్ల ప్రశాంత్, కేదాశి వెంకటేశ్వర్లు, గడ్డం భాస్కర్ ,డిఎస్ మూర్తి, కుసుమ సతీష్, వంగ సూర్యనారాయణ, గడ్డం కేశవమూర్తి, పులికంటి రాజేందర్, సత్యనారాయణ, జిల్లా నాయకులు కుల బాంధవులు పాల్గొన్నారు

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి భాజపా ఆధ్వర్యంలో పాలాభిషేకం



పాలకుర్తి మార్చ్ 01 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ జిల్లాలోని మామునూరు లో ఎప్పటినుంచో పెండింగ్ లో ఉన్న విమానాశ్రయాన్ని ఏర్పాటు చేసేందుకు నిధులు విడుదల చేసిన భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి చిత్రపటానికి పాలకుర్తి మండల శాఖ అధ్యక్షులు మారం రవి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ మాట్లాడుతూ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన అప్పటినుండి నేటి వరకు కూడా అమృత నగరం పేరుతో వరంగల్ కి అనేకమైన వేలకోట్ల నిధులను ఇవ్వటమే కాకుండా నిన్న మామునూరులో విమానాశ్రయం ఏర్పాటు చేసేందుకు దాదాపు 400 కోట్ల రూపాయల నిధులను వెచ్చించినందుకు గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ గారికి వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రజలు సర్వదా రుణపడి ఉంటారని, భవిష్యత్తులో కూడా అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించేందుకు నరేంద్ర మోడీ గారు ఉత్సాహంగా ఉన్నారని ,వారి అడుగుజాడల్లో నడవడానికి జిల్లా ప్రజలు కూడా సుముఖంగా ఉన్నారని , విమానాశ్రయ ఏర్పాటుతో స్థానిక ప్రజలకు కూడా వ్యాపార పరంగా వివిధ దేశాలతో పాటు దేశంలోనే వివిధ నగరాలకు రవాణా సులభతరం అవుతుంది అని అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా కాన్సిల్ మెంబర్ మంచినీళ్ల ఉపేందర్ రెడ్డి, జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, దుంపల సంపత్, మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్ వేల్పుల దేవరాజు, , మండల నాయకులు కాసోజు సమ్మయ్య చారి,మామిండ్ల వెంకన్న,బీజేవైఎం నాయకులు రానప్రతాప్ చారీ,తండ వినయ్,కర్ణాకర్,బెల్లి సతీష్,కుమార్,శ్రీనివాస్,చారీ , తదితరులు పాల్గొన్నారు

## స్కోప్ ఎన్జీవో ఆధ్వర్యంలో బాలల హక్కులు మరియు బాల్య వివాహా చట్టాల పైన అవగాహన సదస్సు



పాలకుర్తి మార్చ్ 01 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండల కేంద్రంలో గల జడ్పీహెచ్ఎస్, మరియు కర్మెల్ కాన్వెంట్ హై స్కూల్ లలో స్కోప్ ఎన్జీవో ఆధ్వర్యంలో ' బాలల హక్కులు మరియు వివాహ చట్టాలు పైన అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ అవగాహన సదస్సులో స్కోప్, ఎన్జీవో, సి ఎస్ ఎం లు నాద్ర తబస్సుమ్, తరుణ్,మరియు భరోసా సిబ్బంది రేష్మ, సునీతలు ప్రసంగిస్తూ అంతర్జాతీయ బాలల హక్కుల ఒడంబడిక ప్రకారం బాలలకు హక్కులను వివరించడం జరిగింది. అనగా జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, పాల్గొనే హక్కు మరియు అభివృద్ధి చెందే హక్కులను వివరిస్తూ మరియు బాధ్యతలు గురించి వివరించారు, హక్కులను భంగం కల్గినప్పుడు బాలలకు ఉన్న చట్టాలను ద్వారా రక్షణ పొందాలని చెప్పారు. బాలలు ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యంగా బాల్య వివాహాలు , బాల కార్మికులు, బడి మానేసిన పిల్లలు, బాలల పై లైంగిక వేదింపులు మొదలగు సమస్యలు వాటి పరిణామాలు వివరిస్తూ వాటికి సంబంధించిన చట్టాలను పిల్లలకు అవగాహన చేయడం జరిగింది. అలాగే ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి కానీ స్కోప్ ఎన్జీవో వారికి గాని కాల్ చేసి సమాచారం అందియాల్సిందిగా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం శోభ రాణి, కార్మల్ స్కూల్ హెచ్ఎం లైజబీత్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పోచమ్మ మైదానంలో ఆగిన కల్చరల్ భవనం ను వెంటనే పూర్తి చేయాలి



వరంగల్ టౌన్, మార్చి 01, మేజర్ న్యూస్ సూర్య,నంది అవార్డు గ్రహీత కుంట శాంతి కళలకు పుట్టినిల్లు అయిన ఓరుగల్లులో కళాకారులకు కళాభవనం లేకపోవడం దురదృష్టకరమని ఒక రకంగా కళాకారులు కళల పట్ల నిర్లక్ష్య వైఖరి సరైంది కాదని నంది అవార్డు గ్రహీత కుంటశాంతి అన్నారు. కుంట శాంతి విలేకరు లతో మాట్లడుతు గత కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నప్పుడు అన్ని రంగాల కళాకారులు వరంగల్ లో కళాభవనం మినీ రవీంద్ర భారతి ఏర్పాటు చేయాలని ప్రజా ప్రతినిధులకు అధికారులకు మెమోరండం సమర్పించి ఎన్నో ఆందోళనలు నిరసనలు వ్యక్తం చేయడం మూలంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2013 సంవత్సరంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి గా కొనసాగిన బస్వరాజు సారయ్య పోచమ్మ మైదానం సమీపంలో బహుళ సాంస్కృతిక కళాభవనం మల్టీ పర్పస్ కల్చరల్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది .ఇందుకోసం ప్రభుత్వం నాలుగు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగింది. ఏడాది కాలంలో నిర్మించాలని నిబంధనలతో టెండర్లు నిర్వహించడం జరిగింది. హైదరాబాదుకు చెందిన నిర్మాణ సంస్థ శ్రీ కో ప్రాజెక్టు నిర్మాణ సంస్థ కాంట్రాక్టు దక్కించుకోవడం జరిగింది.మొదటి విడతగా పర్యాటకశాఖ కళాభవన నిర్మాణానికి ఒక కోటి రూపాయలు నిధులు విడుదల చేయడం జరిగింది. నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగింది.బేస్ మెంట్ పిల్లర్లు మరియు జనరేటర్ రూమ్ నిర్మించిన కాంట్రాక్టరు కు 69.88. లక్షలు మాత్రమే ప్రభుత్వం చెల్లించడం జరిగింది. మిగత పనులు చేపట్టాలంటే నిధులు విడుదల చేయాలని కాంట్రాక్టరు పనులు చేయడం నిలిపివేచాడు .దీంతో 11 సంవత్సరాలుగా నిర్మాణ దశలోనే ఆగిపోవడం జరిగింది. 2022 సంవత్సరంలో అప్పటి పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అప్పటి ఎమ్మెల్యే సూచనల మేరకు కళాభవనం స్థానంలో హరిత హెూటల్ నిర్మించాలని ఆలోచన చేసి పరిశీలించడం జరిగింది. మంత్రి కళాకారులు అధికారులు వరంగల్ లో ఒక్క ఆడిటోరియం లేనందున ఇక్కడ కళాభవనం నిర్మిస్తేనే బాగుంటుందని సూచించగా కళాభవనంతో పాటు హరిత హెూటల్ కూడా ఇందులోనే నిర్మించడం జరుగుతుందని అవసరమైతే డిజైన్ మార్చి పనులు చేపడతామని మంత్రి చెప్పడం జరిగింది.వరంగల్ హనుమకొండ జిల్లాల ఏర్పాటులో భాగంగా నగరంలోని పోతన ఆడిటోరియం హనుమకొండ జిల్లాలో కలవడం జరిగింది. అది కూడా చాలా సంవత్సరాల క్రితం నిర్మించడం మూలంగా శిథిల అవస్థలోనే ఉంది. కావున ఇక్కడ ఉన్నటువంటి ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నాయకులు పోచమ్మ మైదానంలో కళాభవనం మినీ రవీంద్ర భారతి ఏర్పాటు కోసం కృషిచేసి సాధించవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ మా కళాకారుల పక్షాన ఈ జిల్లా ప్రజల పక్షాన ప్రత్యేక చొరవ తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుకెళ్లి పోచమ్మ మైదానంలో కళాభవనం నిర్మించాలని కుంట శాంతి విజ్ఞప్తి చేశారు.

## నేషనల్ అకాడమీ వారి ఆధ్వర్యంలో నిర్మాణరంగం, ఎలక్ట్రికల్ ట్రైనింగ్, ల్యాండ్ సర్వే ట్రైనింగ్ లో ఉచిత శిక్షణ

కాజీపేట మార్చి 01 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ అకాడమీతో కలిసి నిరుద్యోగ యువతకు భవన నిర్మాణ రంగంలో, విద్యుత్తు పని( ఎలక్ట్రీషియన్), (భూమి) ల్యాండ్ సర్వే లలో ఉచితంగా శిక్షణను ఇచ్చి, శిక్షణ సమయంలో వారితోషకం ఇచ్చి, ఉత్తీర్ణత పత్రాన్ని (సర్టిఫికెట్) కూడా ఇవ్వనున్నారు. ఈ రంగాలలో శిక్షణ పొందాలని ఆసక్తి కలవారు కాజీపేట లోని విక్టరీ ఐటిఐ నందు గాని, 9963611239, 9949684763 నంబర్ నందు డైరెక్టర్ అశోక్ కుమార్ ను కానీ సంప్రదించగలరు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్యే నాయిని





## వరంగల్ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన సందర్భంగా సీఎం కి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని,జిల్లా నేతలు

హనుమకొండ ,మార్చి01, మేజర్ న్యూస్ సూర్య,వరంగల్ ప్రజల కోరిక మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్ లో ముఖ్యమంత్రి నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలసి జిల్లా ప్రజల పక్షాన,ప్రజా ప్రతినిధుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వెంట ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు, కాంగ్రెస్ నేతల పాల్గొన్నారు

# అత్యంత వైభవోపేతంగా సోమన్న సన్నిధిలో అగ్నిగుండాల నిర్వహణ





పాలకుర్తి ,మార్చి 01 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి స్వయంబు శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని శనివారం తెల్లవారుజామున నాలుగు గంటలకు అగ్నిగుండాలు మరియు మహా పూర్ణాహుతి భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవోపేతంగా నిర్వహించినారు, ఈ సందర్భంగా సల్వాది మోహన్ బాబు మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్క శాఖ అధికారులకు మరియు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ సూపర్డెంట్ వెంకటయ్య, ఆలయ అర్చకులు, అనిల్ శర్మ, నాగరాజు శర్మ, మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అదేవిదంగా శ్రీ సోమేశ్వర స్వామి కి అంగరంగ వైభవంగా 21 కేజీల పెరుగన్నంతో అన్నపూజా పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రముఖ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన కోరిన కోరికలు తీర్చే స్వయంభు శ్రీ చండిక సమేత సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ రోజు శ్రీ సోమేశ్వర స్వామి వారికీ 21 కేజీల పెరుగన్నం తో మహా అన్న పూజ నిర్వహించిన ఆలయ అర్చకులు,వేదపండితులు, రాష్ట్ర అర్చక జేఏసీ చైర్మెన్ దేవగిరి రమేష్ శర్మ,దేవగిరి అనిల్, మత్తగజం నాగరాజు దేవగిరి సునిల్,సంతోష్ ,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఏలియా మృతి

వరంగల్ టౌన్, మార్చి ,01, మేజర్ న్యూస్ సూర్య, నగరం 14వ డివిజన్ సుందరయ్య నగర్ గ్రామానికి చెందిన పోలేపాక గుండెపోటుతో మృతి చెందారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కే. ర్. నాగరాజు ఆదేశాల మేరకు మాజీ జెడ్పిటిసి తూర్పాటి సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ ,మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వారి నివాసానికి వెళ్లి భౌతికాయానికి పూలమాలవేసి ఆర్థిక సహాయం చేసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి మనో ధైర్యం తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ డివిజన్ ప్రెసిడెంట్ పస్థం శంకర్ సుందరయ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు త్రికోవెల శీను, ఎన్టీఆర్ నగర్ గ్రామ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్, ఏనుమాముల గ్రామ అధ్యక్షుడు సౌరం చిన్ని, బాలాజీ నగర్ గ్రామ అధ్యక్షుడు కడెం కుమార్, ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2 గ్రామ అధ్యక్షుడు వరంగల్ భాషా భాయ్, ఎస్సార్ నగర్ గ్రామ అధ్యక్షుడు మచ్చర్ల స్టాలిన్, సౌరం అభిలాష్, పురాణం రవి,



కాశెట్టి కమలాకర్, వడ్లకొండ తిరుపతి, ఎండి సందాని, చిలువేరు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు